# HANNA KRUPA®

Christian Devotional Monthly Magazine

సంపుటి : 10 సంచిక : 11


ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 4 |
| విలియంకేరి......... | ఆంద్రూస్ దావల | 5 |
| మరుగైన ఇశ్రాయేలు.... | హన్నాకృప డెస్క్ | 7 |
| ఓ పేదా! ఓటమి నీదా? | బి.ఎ.విజయం, బేస్తవారిపేట | 9 |
| ది డే ఆఫ్ మిషన్ | కె.జె.డబ్ల్యు. జయకుమార్, నెల్లూరు | 10 |
| లోకం తీరు | హన్నాకృప డెస్క్ | 11 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ॥టి.యస్.వి.ప్రసాదరావు, గుంటూరు | 13 |
| మే నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 16 |
| విశ్వాసంలో .... | కొడవటికంటి | 17 |
| ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు | రత్నకుమారి హనోకు, ఇబ్రహీంపట్నం | 19 |
| కీ॥శే॥వై.యస్.చిన్నకొండా రెడ్డి | శ్రీ.వై.యస్.ప్రకాశ్ రెడ్డి , పులివెందుల | 21 |
| సాక్ష్యము | శ్రీమతి శారా అబ్రాహాము , కాకినాడ | 23 |
| గొల్లపల్లి నతనయేలు | ఎన్.యమ్.సుందరమణి గిడియన్ | 25 |
| సాక్ష్యము | రాసామి నతనయేలు, కొత్తపట్నం | 27 |
| యేసు కథ | కొడవటికంటి | 31 |
| ప్రార్ధనా వీరులు | బ్ర .కిన్నెర రూబెన్, గుంటూరు | 28 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

**9866716506**


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పడే ఆన్‌లైన్‌లో వేయండి.**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**
బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి,
క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# జీవనమంతయు...



నాలుగు రోజుల క్రితం చీరాలనుండి నా రూముకు వచ్చాను. మూడు ఐదు వందల కాగితాలలో రెండే ఉన్నాయి. ఒకటి లేదు. అంగుళం అంగుళం వెదికాను. డబ్బు పోయి నందుకు కాదు. అలా డబ్బులు పోవడానికి దేవుడు ఎందుకు ఒప్పుకొన్నాడు? అది నువ్విచ్చిన డబ్బే కదా! అని ప్రార్థించాను. ఆ పగలంతా ప్రాణం ఆయాసంగా ఉంది. నా పొరపాటు ఏమిటి? సాయంకాలం గదిలో అడుగు పెట్టగానే ఐదువందల కాగితం అక్కడ లోపల వాకిట్లో ఉంది. ప్రభువుకు కృతజ్ఞతలు తెల్పాను.

డబ్బు తీసుకొనే విషయములో కాని, వాడే విషయములో గానీ నేను ఏ పొరపాటు చెయ్యలేదని ప్రభువు చెప్పినట్లు భావించాను. ఆమె బీదదే! భర్త లేనిదే! అయినా దేవునికిచ్చే విషయంలో ఆమె అలవాటు మారలేదు. బైబిలు గ్రంధములోనే ఆ విషయం వ్రాయబడింది. అంటే ఆ నాలుగు వచనాల చిన్న సంఘటన దేవుడు ముద్రింపజేసినది నా కోసమే కదా!

ఆయన మనం ఎవరెవరము దేవుని ప్రేమించి ఎంత ఇస్తున్నామో ఖచ్చితంగా గమనిస్తున్నాడు.

యేసుప్రభువు సిలువ మరణమునకు ముందుగా బేతనియ గ్రామములో కుష్టురోగియైన సీమోను ఇంటిలో "బీదలు ఎల్లప్పుడు మీతో కూడా ఉందురు గాని నేనెల్లప్పుడు మీతో కూడ ఉండనని చెప్పాడు. అంటే దేవుడు బీదవారిని ఎల్లప్పుడు దేవుని వలన బీదవారుగా సృష్టించబడతారని కదా! దేవుని కివ్వవలసినవి – అవసరములవల్లనో, స్వార్థము వల్లనో, డబ్బుమీద ప్రేమ వల్లనో విగ్రహారాధనయైన ధనాపేక్ష వల్లనో ఇవ్వక బీదలుగా అవుతారని అర్ధం. దేవుని వాగ్ధానాలు ఏ ఒక్క వ్యక్తికొరకో, దేశానికో సంబంధించినవి కావు. అవి ఆచరించే వారందరికి వర్తిస్తాయి.

నేడు దేవుని వాక్యము ప్రకారం నడువని దేవుని మనుష్యులు కూడా ధనము కలిగి ఉండటానికి కారణం – వారి తల్లిదండ్రులు వారి బిడ్డలకొరకు పరలోకములో డిపాజిట్టు చేసిన డబ్బు యొక్క వడ్డీమాత్రమే! నా తల్లిదండ్రులు ఏ విధంగా పరలోకములో తమ ఆస్థిని కూడ బెట్టారో నాకు తెలుసు. వాటివలననే ఈరోజు నేను సమృద్ధి లో ఉన్నానని నేను నమ్ముతున్నాను.

మనం కూడ మన చర్యలను యదార్థంగా దేవుని చిత్త ప్రకారం ప్రేమిస్తే మన బిడ్డల భవిష్యత్తు కొరకు దేవునికి ఇప్పుడిస్తాము.

నేను కొందరి ఇండ్లకు వెళ్ళినప్పుడు ప్రార్థన తర్వాత చందాను, వారి పిల్లలచేతిలో పెట్టి నాచేతిలో పెట్టిస్తారు. వారి తాహతుకు వారిచ్చినది అసలు – అసలు ఎన్నదగినది కాదు. వారెంత పీనాసితనంగా ఇస్తున్నారు. ప్రేమపూర్వకంగా ఇస్తున్నారో, స్వార్థపూరితముగా ఇస్తున్నారో దేవునికి తెలియదా?

దేవుని ప్రేమించుట ప్రారంభిస్తే మన ముఖ వర్చస్సే మారిపోతుంది. ప్రజలతో చివరికి శత్రువులతో కూడా మనం మాట్లాడే తీరు మారిపోతుంది. ఇతరులకు ఇచ్చే విషయములో కూడా మన ప్రయత్నము లేకుండానే ఇస్తాము.

ఆ బీదవిధవరాలు రెండు కాసులు చందా పెట్టెలో వేసేటప్పుడు ఆమె హృదయంలో ఆమె దేవుని ఎంత ప్రేమిస్తుందో ప్రభువు మనకు చూపించాడు. దేవునికి ప్రేమించి ఇచ్చే ప్రతి పైసాను, దేవుడు ఆశీర్వదించును.

నేను పత్రికాముఖంగా అనేక గ్రామాలు పల్లెలు, పట్టణాలు దర్శిస్తుంటాను. సాధారణముగా పాస్టరుగారింటికి ఆనుకొనే మందిరము ఉంటుంది. ఆ మందిరములో కొందరు సైకిళ్ళు పెట్టుకోవటానికి సిమెంటు బస్తాలు ఓ మూలలో పెట్టడం, సొంత ఇంటి సామాను మందిరములో ఉంచి ఆరాధన సమయములో పరదా కడుతుంటారు. భారత దేశములో ఒక మతస్తులు వారి ప్రార్థనా మందిరము లోపలికి వెళ్ళాలంటే కాళ్ళుకడుక్కొని వెళ్ళాలి. వాళ్ళ ఇండ్లు ఏమీ బాగోవు. వారు బీదలే! కానీ దేవుని మందిరాలు ఎంతో శుభ్రంగా, ఆరాధనా స్థలాలుగా అనిపిస్తాయి. **(సశేషం)**

# విలియం కేరి - మహనీయ జీవితం

1

రచన – ఆంద్రూస్ దావల

**విశ్లేషణ (ఆంద్రూస్ దావలగారు) :–** ఆధునిక మిషనెరీలకు ఆధ్యుడు, ఆదర్శప్రాయుడు విలియంకేరి. ఆ విషయం జీవితాంతం వరకు కేరికి తెలియదు. "మీ జీవితమే ఒక కళ" అని ఎవరో మిత్రులంటే ఆయన ఒప్పుకోలేదు. నా వరకైతే జీవించడం క్రీస్తు కోసం అంటాడు. ఏది ఏమైనా ఆయనిప్పుడు క్రీస్తు సన్నిధిలో కూర్చుని మన సంభాషణ వినలేడు గనుక వాస్తవాల్ని మనం చర్చించుకోవచ్చు. అవును – సృజనకు దర్పణం విలియం కేరి జీవితం. ఆయన జీవిత గమనం, వ్యక్తిత్వ వైశిష్ట్యాలు సృజనాత్మకత, ఆధ్యాత్మిక రంగాలలో ఎంత బలవత్తరంగా పెనవేసుకునుండేవో రేఖా మాత్రంగా పరిచయం చేసే అక్షరయజ్ఞం ఈ గ్రంథం.

ఆయన గురించి, కార్యకలాపాల గురించి, ఆయన కుటుంబం గురించి వ్రాసిన పుస్తకాలు, డజను దాకా వెలుగు చూశాయి. లక్షలాదిమంది చదివారు. అయిపోయింది. మరలా ఈ పుస్తకమెందుకు? అనే సందేహం చూసినవారికి రావచ్చు. 1940వ దశకంలో సి.ఎల్.ఎస్. మద్రాస్‌వారు ప్రచురించిన 16 పేజీల చిన్న పుస్తకం చదివినప్పటి నుండి విలియం కేరి జీవితం నాకొక అధ్యయన ఇతివృత్తమయింది. 1953 మార్చిలో కలకత్తా వెళ్ళి ఆరునెలల పాటు ఆయన అధ్యయన పర్యటకుడనయ్యాను.

1793 నవంబరు 11 వతేదీన కేరి డచ్ ఓడలో నుంచి బంగాళాఖాత సముద్ర తీరముపైన కాలుపెట్టినప్పటి నుండి ఇండియాలో బెంగాల్ ప్రాంతం మేరకు ఆయన స్పృశించిన నేలనంతా కాకున్న, కొంతవరకైనా నేనూ తాకాను. దేబట్టా, ముద్నబతి, దీనాస్‌పూర్, మాల్దా, సుందర్ బన్ అడవులు, సెంపూర్, హుగ్లీనది, మొట్టమొదటిగా శేఖర్ బజారులో కట్టిన చర్చి భవనం, ఫోర్ట్ విలియం, కేరి ప్రారంభించిన ముద్రణాలయ ప్రదేశం, బైబిలును వివిధ భాషల్లోకి అనువాదం చేస్తున్నప్పుడు అనేక భాషాపండితులు కేరితో పాటు కూర్చున్న పెద్ద హాలు, ఇద్దరు భార్యల సమాధులు, ప్రసంగించిన దేవాలయం, సమకూర్చిన గ్రంధాలయం ఆయన స్వయంగా తన చేతులమీదుగా నెలకొల్పిన ఉద్యానవన ప్రాంతం తొలిగా సతీసహగమనం జరగడం చూసి కన్నీరు మున్నీరుగా విలపించిన ప్రాంతం. కుష్టురోగులకు ఆశ్రయం కల్పించిన చోటు. నగరంలో ఆయన నిర్మించిన అతిపెద్ద ఉద్యానవనం. ఇక ఆయన సృష్టించిన విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలు దర్శించు కునే అవకాశం ఆ యేసయ్యే నాకు కల్పించాడనవచ్చు. 1993 జూలై వరకు తరచూ నా దర్శనం కొనసాగింది. ఆ పర్యటన, ఆలోచన, అధ్యయనం మననం చేసుకుంటూ వ్రాసిన జ్ఞాపకాలే ఈ పుస్తకం. కేరి విషయంలో నాకున్న అవగాహనకు ఈ పుస్తకం అక్షరరూపం. అందుకే ఈ మరొక పుస్తకం.

1993 జూలైలో నేను కలకత్తా దర్శించినపుడు మరోమారు సిరంపూర్ విశ్వవిద్యాలయ ఆవరణమంతా కలియ దిరిగాను. చివరిగా లైబ్రరీకి వెళ్ళి ఆయన ఫోటో నింపాదిగా చూస్తున్నాను. పారవశ్యంలో ఉంది ఆయన కంటి చూపు. శిల్పి తనుచెక్కిన శిల్పాన్ని తనే తన్మయంగా చూసుకోవడం పరిపాటి. కేరి తానుగా సృష్టించిన ప్రపంచ ప్రసిద్ధ విశ్వ విద్యాలయాన్ని అహర్నిశలు తన్మయంగా చూసుకుంటున్నట్లున్నాయి ఆ చూపులు.

ఆ పర్యటనలో భట్టాచార్య మునిమనుమడు అమర్త్య భట్టాచార్యను కలుసుకోవడం జరిగింది. అది సుదినమనుకున్నాను. సంభాషిస్తూ ఒక సందర్భంలో "చౌరంగిలో ఉన్న గ్రంధాలయంలో ఎన్నేళ్ళుగానో గోడ నలంకరించిన విలియం కేరి ఫోటో ఏమయింద"ని ఆయన్ని అడిగాను. "అదే నాకూ అంతుబట్టం లేదు. వెస్ట్‌బెంగాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నాకూ ఆ ఫోటో కనిపించడం లేదు. పోనిద్దురూ! భారతీయులు ఇంకా విలియం కేరికి తమ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారనడానికి బొటానికల్ గార్డెన్‌లో కేరి నిలువెత్తు విగ్రహం సలక్షణంగా ఉంచారు. అది చాలు" అన్నాడు.

మేమిద్దరం టీ తాగుతున్నపుడు ఆయనకేదో యాదృచ్ఛికంగా తట్టినట్టుంది. "అసలు విషయం మరచి

పోయాను. మా ముత్తాతగారు కేరిని గురించి మననం చేసుకుంటూ వ్రాసుకున్న ఒక ఘట్టాన్ని గురించి మీకు చదివి వినిపిస్తాను. అది మీకు బెంగాలీ నుండి ఇంగ్లీషులోకి అనువాదం చేసి వినిపించాలి" అంటూ బీరువాలోనుంచి పాత కాగితాలు తెచ్చి, మాముందుంచి, అందులోంచి ఒక కాగితం తీసి చదువుతూ ఇంగ్లీషులో వినిపించాడు, ఉపోద్ఘాతంతో సహా!

"మా ముత్తాతగారు ఓసారి విలియం కేరీతో అన్నాడట. మహామనిషి కావలసిన ఒక సర్వోత్తమ మానవునికి నిష్కారణంగా దైవత్వం ఆపాదించి క్రీస్తుకు అన్యాయం చేశారు. మీరు ఒక పుస్తకం వ్రాయండి. దానిపేరు దైవత్వం నుండి క్రీస్తుకు విముక్తి" అన్నాడట. అది విన్న విలియం కేరి ముఖం ఎర్రబడిందట. రెండుకళ్ళు చెమ్మ గిల్లాయట. ఎలాగో తమాయించుకొని తిరిగి ఈవిధంగా అన్నాడట.

"ఒక క్రైస్తవుడు తన లక్ష్యసిద్ధికి గోడ కట్టాడని నేను నిన్ను అపార్థం చేసుకోవడం లేదు. నీ సలహాకు కారణం నీ ఆలోచనల్లో అవగాహన రాహిత్యమే. క్రీస్తును మానవుడిగా జమకట్టే కదా, ఆయనను సిలువవేసి చంపమని స్వజాతి యూదులే కేకలు వేస్తే పరజాతి రోమనులు నిలువునా సిలువ వేసి హత్యచేశారు. నీ కోరికమేరకు నేనా సిద్ధాంతాన్ని ఒక పుస్తకరూపంలో పరచి, లోకానకి వెల్లడిస్తే నేనొక ఉన్మాద సిద్ధాంతాన్ని గుండె లోతుల్లోంచి వెలుపలకు తెచ్చి కొత్త కోణంలో క్రీస్తును చూపించి, మరోమారు క్రీస్తును నా చేతుల్తో సిలువవేయమని నీవు నన్ను పురికొల్పుతున్న ట్టుంది. ఆ ఘాతుకం నావల్ల కాదన్నా"డట విలియం కేరి. నాకైతే క్షణంలో విలియం కేరిని ఒక కొత్త కోణంలోంచి చూసినట్టుంది. అది కేరి విశిష్ట విశ్వసనీయత. ఒక్కసారి గాఢంగా విశ్వసించాను. ఒక్క క్షణం ఊపిరి పీల్చుకోవడానికి ఆగి, ఆ ఇంటిలోంచి బయటకు నడిచాను.

విలియం కేరిని మరో కోణంలో చూస్తే తన మిషనెరీ కార్యకలాపాలకు భారతదేశాన్ని ఎన్నుకోవడం అనాలోచికం, యాదృచ్ఛికమైన ఆయన ఎంపిక నిర్దుష్టమని భవిష్యత్తు నిరూపించింది. కేరి ప్రకృతి ప్రేమికుడు. ప్రకృతి ఒడిలో ఆయన తనువంతా పారవశ్యమవుతుంది. ప్రకృతిని దేవుని ప్రతిరూపంగా భావించుకునే నైజమాయనది. ఇటు భారతీయుల్ని గురించి క్షుణ్ణంగా ఆలోచిస్తే మతం పేరిట ప్రకృతిని పంచభూతాలుగా విభజించి మరలా వాటిని ముడివేసి అదొక మహాశక్తిగా, అదే స్త్రీమూర్తిగా రూపొం దించుకొని ఆరాధిస్తూ, ఆ భావననే తమ అభిమతంగా, మతంగా అవలంభించాడు భారతీయుడు. కేరికి భారతీయుని కి ఒక దశలో సామ్యముంది. ఒక దశలో ఏకత్వముంది. ఆ ఏకత్వాన్ని విభజించి, విశ్లేషించి మీరు ప్రకృతినే చూశారు గాని, మతంపేరిట ప్రకృతినే ఆరాధిస్తున్నారు గాని, దానిని సృష్టించిన నిజదేవుడెవరో తెలుసుకోండని క్రీస్తే ఆ నిజదేవుడని సౌమ్యమార్గంలో క్రీస్తును ప్రకటించగలిగాడు.

దైవసేవకు, సువార్త ప్రకటనకు సేవకులు ఎన్నో సౌకర్యాలు కోరుకునే ఈ శతాబ్దంలో కేరి జీవితం దర్శిస్తే సేవకు మార్గదర్శక సూత్రాలేమిటో బోధపడతాయి.

ఆయనను గురించి నేను చిత్రించినది ఒక కళారూపకమేమో గాని ఆయన జీవితం మాత్రం ఒక కళ కాదు. సువార్త ప్రచారోద్యమంలో నిలువునా క్రీస్తుతో ముడిపడిన కేరి జీవితం విభిన్న సందర్భాలలో ఎన్ని వైవిధ్యమైన ఒడిదుడుకులకు లోనయిందో ప్రపంచం గుర్తించిందా? ఆయనకు ఎదురైన కష్టాలను ఆయన గుర్తుంచుకోలేదు. అందుకెవరో కారణమని ఎవరిపైనా నిష్టూరపడలేదు. ఆడంబరాల కలవాటు పడలేదు. అణువంత సుఖపడినా తర్పణంగా ఆనందాశ్రువులు చిందిస్తూ యేసయ్యకు అంజలి ఘటించాడు. ఆగర్భ కడలి అంతరంగాన జరిగే అవిశ్రాంత మదనమేమిటో, వయ్యారం గా తీరం చేరుకునే కెరటాలను చూసి కేరింతలు కొట్టే అమాయక పసిపాపల అవగాహన కందే విషయమా? కొంతలో కొంత నేనర్థం చేసుకున్నాను. కష్టాల కడలిలో బంధీగా కేరి అనుభవించిన నికృష్టజీవితం నాదిగా భావించు కుంటే కళ్ళు కన్నీటి కడవలయ్యేవి. అందుకనే కేరి జీవిత చిత్రణకు నేనుపయోగించిన కుంచె మాటిమాటికీ ఎండి పోతుండేది.

**(సశేషం)**

# మరుగైన ఇశ్రాయేలు పది గోత్రాలు

యేసుప్రభువు ఈలోకమునుండి పరమునకు వెళ్ళిన తర్వాత శిష్యులు యెరూషలేములోనే నిలబడిపోయి ఆలయ ప్రాంగణంలో దాదాపు అయిదువేలమంది కంటే ఎక్కువమంది కూడుకొని ప్రార్ధనలు చేసుకొంటూ యేసు రెండవ రాకడకై ఎదురు చూడసాగారు. యేసుప్రభువు – "మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులుగా చేయుడి" అని చెప్పిన మాటను మరచిపోయారు.

యెరూషలేములో నివశించే యూదులకు ప్రపంచ మంతా చెదరివున్న యూదుల పరిస్థితులు తెలుసు. ఏ దేశములో యూదులు ఎక్కడ నివశిస్తున్నారు తెలుసు. ఎందుకంటే విదేశములో ఉన్న యూదులు పస్కాపండుగకు యెరూషలేముకు తప్పక వస్తారు.

యేసుప్రభువు ద్వారా వచ్చిన రక్షణ యూదులకు మాత్రమే చెందుతుందని నాటి శిష్యులందరూ నమ్మారు. కనుక యేసుప్రభువు ద్వారా రక్షించబడినను ముందు యూదామతము తీసుకొంటేనే యేసురక్షణ అని భావించారు. వారికి అంటే యేసు నామమున శ్రమ వచ్చినప్పుడు యెరూషలేము నుండి పారిపోయిన క్రైస్తవ యూదులు అందరు యూదయ సమరయ దేశములయందు చెదరి పోయాయి.

స్తెఫను విషయములో కలిగిన శ్రమలను బట్టి చెదరిపోయిన వారు యూదులకు తప్ప మరి ఎవరికిని వాక్యము బోధింపక.... అపో.కా. 11:19

తర్వాత కాలములో 12మంది శిష్యులలో మిగిలిన వారు ప్రపంచములో యూదులు నివశించే ప్రాంతాలకు వెళ్ళి సువార్త ప్రకటించారు.

మరుగైన పదిగోత్రముల వారిలో కొందరు భారత దేశములో కేరళలో నివశించుచున్న సంగతి ఎరిగియున్న తోమా, నతనయేలు భారతదేశానికి వచ్చారు.

క్రీస్తుపూర్వం 13-14వ శతాబ్ధంలో ఐగుప్తు దేశము నుండి విమోచించి పాలు తేనెలు ప్రవహించు 'కనాను' దేశమునకు – పక్షిరాజు తన గూడురేపి పిల్లలపైకి అల్లాడుచు రెక్కలు చాపుకొని, వాటిని పట్టుకొని, తన రెక్కలమీద వాటిని మోయునట్లు యెహోవా అందరిని నడిపించి, ద్వితి. 32:11 మోయాబుల మైదానములో మోషేతో సెలవిచ్చినదేమంటే నేను నేడు నీకాజ్ఞాపించు సమస్తమైన ఆజ్ఞలను కట్టడలను నీవు అనుసరించి నడుచు కొనవలెనని నీ దేవుడైన యెహోవా సెలవిచ్చిన మాట విననియెడల ద్వితి. 28:15 నుండి 64 దేశము యొక్క ఈ కొన మొదలుకొని ఆ కొన వరకును సమస్త జనముల లోకి యెహోవా నిన్ను చెదరగొట్టును.

ఆ జనములలో నీకు నెమ్మది కలుగదు. నీ శరీరానికి విశ్రాంతి దొరకదు. 25వ వచనము ఒక్క మార్గమున వారి ఎదుటికి బయలుదేరి నీవు పలుమార్గముల ద్వారా వారి ఎదుటినుండి పారిపోయి భూరాజ్యములన్నిటి లోనికి ఇటు అటు చెదరగొట్టబడుదువు.

అయితే రాజైన సోలోమోను తాను కట్టించిన ఆలయ ప్రతిష్టరోజు దేవునికి ఈవిధముగా ప్రార్ధించాడు. 1రాజులు 8లో "పాపము చేయనివాడు ఒకడును లేడు. వారు (ఇశ్రాయేలీయులు) నీకు విరోధముగా పాపము చేసిన యెడలనేమి, నీవు వారిమీద కోపగించుకొని వారిని శత్రువుల చేతికి అప్పగించిన యెడలనేమి వారు వీరికి దూరమైనట్టె గాని, దగ్గరైనట్టె గాని ఆ శత్రువుల దేశములోనికి చెరగా కొనిపోయినప్పుడు వారు చెరగా కొనిపోబడిన దేశమందు మేము చేసినదానిని మనస్సునకు తెచ్చుకొని, మేము దుర్మార్గులమై ప్రవర్తించి పాపము చేసితిమని చెప్పి మమ్మును చెరగా కొనిపోయిన వారి యొక్క దేశమందు పూర్ణ హృదయముతోను, పూర్ణాత్మతోను వారు నీ తట్టు తిరిగి నీవు వారి పితరులకు దయచేసినట్టును నీవు కోరుకొనిన పట్టణమందు నీ నామఘనతకు నేను కట్టించిన మందిరము తట్టును నిన్ను గూర్చి ప్రార్ధన చేసిన యెడల ఆకాశమందు నీ నివాస స్థలమందు నీవు వారి ప్రార్ధన విన్నపము విని వారి వారి కార్యమును నిర్వహించి నీకు విరోధముగా పాపము చేసిన నీ జనులు నీ విషయమై అపరాధులైన ఆ తప్పులను, వారిని క్షమించి, వారిని చెరలోకి కొనిపోయిన వారు – వారిని క్షమించునట్లు వారియెడల కనికరము

పుట్టించుము. వారు ఐగుప్తు దేశములోనుండి ఆ ఇనుప కొలిమిలో నుండి నీవు రప్పించిన నీ జనులను........అని ప్రార్థించెను.

1948లో స్వతంత్ర ఇశ్రాయేలు దేశానికి అంకురార్పణ జరిగింది. పాలస్తీనాలో ప్రారంభమైన ఈ ప్రక్రియ మే 15, 1948 నాటికి ఇశ్రాయేలు దేశము ఆవిర్భవించి, అద్భుతమైన రీతిలో చుట్టు ఉన్న విరోధులైన దేశాలను జయించి, ఆశ్చర్యకరమైన రీతిలో స్థిరపడిన తర్వాత ప్రపంచమంతటా చెదరివున్న ఇశ్రాయేలు జనాంగము స్వదేశానికి చేరుకొంటున్నారు, చేరుకొన్నారు.

**ద్వితియోపదేశకాండము 30 : 1 నుంచి 7 వరకు**

**1.** నేను నీకు వినిపించిన యీ సంగతులన్నియు, అనగా దీవెనయు శాపమును నీమీదికి వచ్చిన తరువాత నీ దేవుడైన యెహోవా నిన్ను వెళ్లగొట్టించిన **2.** సమస్తజనముల మధ్యను వాటిని జ్ఞాపకము చేసుకొని, నీ దేవుడైన యెహోవా వైపు తిరిగి, నేడు నేను నీ కాజ్ఞాపించు సమస్తమును బట్టి నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను ఆయన మాట నీవును నీ సంతతివారును వినినయెడల **3.** నీ దేవుడైన యెహోవా చెరలోని మిమ్మును తిరిగి రప్పించును. ఆయన మిమ్మును కరుణించి, నీ దేవుడైన యెహోవా నీ ప్రజలలోనికి మిమ్మును చెదరగొట్టెనో వారిలో నుండి తాను మిమ్మును సమకూర్చి రప్పించును. **4.** మీలో నెవరైనా ఆకాశదిగంతములకు వెళ్లగొట్టబడినను అక్కడనుండి నీ దేవుడైన యెహోవా మిమ్మును సమకూర్చి అక్కడనుండి రప్పించును. **5.** నీ పితరులకు స్వాధీనపరచిన దేశమున నీ దేవుడైన యెహోవా నిన్ను చేర్చును, నీవు దాని స్వాధీనపరచుకొందువు. ఆయన నీకు మేలుచేసి నీ పితరులకంటె నిన్ను విస్తరింపజేయును. **6.** మరియు నీవు బ్రదుకుటకై నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ దేవుడైన యెహోవాను ప్రేమించునట్లు నీ దేవుడైన యెహోవా తనకు లోబడుటకు నీ హృదయమునకు నీ సంతతివారి హృదయమునకును సున్నతి చేయును. **7.** అప్పుడు నిన్ను హింసించిన నీ శత్రువులమీదికిని నిన్ను ద్వేషించిన వారిమీదికిని నీ దేవుడైన యెహోవా ఆ సమస్త శాపములను తెప్పించును.

**(సమాప్తం)**

# 33 వ పేజి తరువాయి భాగం

కాలేదు. ఆయన ఆశ్చర్యం నుండి తేరుకొనక ముందే దొర ఇలా అన్నాడు. మిస్టర్ స్టేషన్ మాస్టర్! నీవు నా పిల్లలను ఎందుకు కొట్టావు? వాళ్ళు స్టేషనులో ఉన్న కొళాయి నీళ్ళు తాగినందుకు, కులం పేరుతో తిట్టి, కొడతావా? వాళ్ళు పేదవాళ్ళు, బోర్డింగులో ఉంటున్నారు. కాని వాళ్ళు నా పిల్లలు. నా సంరక్షణలో ఉంటున్నారు. ఇక్కడి పంపులో నీళ్ళు తాగితే తప్పేముంది. ఆ నీళ్ళ పంపు ప్రయాణీకుల కోసం, ప్రజల కోసం ప్రభుత్వం వారు (రైల్వేశాఖవారు) ఏర్పాటుచేశారు. ఆ నీళ్ళు తాగే హక్కు అందరికి ఉంది. నీళ్ళు తాగకుండా పిల్లలను ఆటంకపరచడం నీ మొదటి తప్పు. కులంపేరుతో అవమానకరంగా తిట్టడం నీ రెండవ తప్పు. నేను గనుక నీ మీద రిపోర్టు చేస్తే నీ ఉద్యోగం పోతుంది. కానీ నేను ఆ పని చేయను. నిను క్షమిస్తున్నాను. ఇకముందెపుడూ ఇలాంటి పని చేయవద్దు అని మందలించాడు. స్టేషనుమాస్టరు గర్వం గాలిలో ఎగిరిపోయింది. తాను తప్పుచేశానని, ఇక ముందె పుడూ అలాంటి పని చేయనని దొరను బ్రతిమ లాడాడు. దొర గంభీరంగా అక్కడినుండి చర్చి దగ్గరికి వెళ్ళిపో యాడు.

ఈ సంఘటనను గురించి అందరికి తెలిసి పోయింది. దొర బోర్డింగు పిల్లల పక్షాన ఉండి స్టేషన్‌మాస్టరునే కోపపడిన విషయాన్ని అందరు వింతగా చెప్పుకొన్నారు. నిరుపేదలను, అంటరాని జాతులవారిని, విధవలను, అనాథ బాలబాలికలను ప్రేమించి, ఆదరించి, విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులుగా చేసిన క్రైస్తవ మిషనరీల సేవలు చిరస్మరణీయములు. ప్రతి క్రైస్తవ కుటుంబములోని పూర్వీకులలో ఎవరో ఒకరు లేదా ఇద్దరు మిషనరీల అండదండలతో క్రైస్తవులుగా మారడం, విద్యా వంతులై సమాజంలో గౌరవ మర్యాదలతో జీవించడం మనం గమనించగలము. మిషనరీలు సువార్త ప్రకటనతో పాటు, దీనజన సేవను కూడ జరిగించారు. ఇది వారి క్రైస్తవ ప్రేమకు నిదర్శనం.

(పెద్దలు దావల ఆండ్రూస్‌గారు చెప్పిన సంఘటన ఆధారంగా)

**(సమాప్తం)**

సాక్ష్యము

# ఓ పేదా! ఓటమి నీదా?

**బి.ఎ. విజయం, బేస్తవారిపేట**

మొట్టమొదటిసారిగా ఒక వ్యక్తిని గురించి సమాజాని కి ఎలాంటి అభిప్రాయం ఏర్పడుతుందో అదే అభిప్రాయం చివరివరకు ఉంటుందని మన పెద్దలు చెబుతుంటారు. అది కొంతవరకు నిజమే! కానీ డబుల్ కాట్స్, సోఫాలు, బీరువాలు, ఫ్యాన్లు, కూలర్లతో, లారీ నిండుగా సామాన్లతో వస్తాదని ఎదురుచూస్తు ఉన్న బాపట్ల వాసులకు – ఒక చెక్కపెట్టె, ఒక ట్రంకు పెట్టె, ఒక నులకమంచం, వంట సామాన్లు కలిగి యున్న ఒక గోనెసంచి. వెరసి నాలుగు సామాన్లతో ప్రత్యక్షమైన నా గురించి బాపట్ల ప్రజలలో ఎలాంటి అభిప్రాయం ఏర్పడి ఉంటుందో ప్రత్యేకించి మీకు చెప్పనవసరం లేదనుకుంటాను.

అంతేకాదు అదే అభిప్రాయం కొంతమంది చివరి వరకు కలిగియున్నారంటే నేను అస్సలు బాధపడనేలేదు. ఎందుకంటే ఒక పేదవాడు కట్టెలకోసం అడవికి వెళ్ళి కట్టెలుకొట్టుకొని తిరిగి ఒక ముళ్ళపొదలో నుండి దూరి వస్తున్నప్పుడు అడవి ముళ్ళు ఒకటి అతని కాలిపాదములో బలంగా గుచ్చుకున్నదట. అతనితో కట్టెలకు వెళ్ళిన తోటవారు కాలిలో ముళ్ళునుచూచి బాధపడ్డారు. కానీ ముళ్ళు గ్రుచ్చుకున్న వాని ముఖంలో మాత్రం ఎలాంటి బాధ కనిపించడంలేదు.

అదే విషయాన్ని ముళ్ళుగ్రుచ్చుకొన్న వాడిని ప్రశ్నించగా "అవును, నాకు బాధ కంటే సంతోషమే ఎక్కువగా ఉంది. నా మనసు అంతా కృతజ్ఞతతో నిండి ఉంది. ఎందుకంటే నా పాదములో బలంగా గ్రుచ్చుకున్న ఆ అడవిముళ్ళు నా పాదములో మాత్రమే గ్రుచ్చుకున్నది. గానీ ఒకవేళ నేను ఆ ముళ్ళపొదలో నుండి వచ్చేటప్పుడు పైనున్న ఆ ముళ్ళలో ఒక ముళ్ళు నా కంటిలో గ్రుచ్చుకొని ఉంటే? అంతటి ఆపద నుండి నన్ను కాపాడిన దేవునికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ ఆనందిస్తూ ఉన్నాను" అంటూ కోట్ల విలువ చేసే జవాబు ఇచ్చాడట. అవును, దేవుడు నన్ను గ్రుడ్డివాని గానో, కుంటివానిగానో, ఏదో ఒక అంగవైకల్యంతో బాపట్ల కు పంపలేదు కదా! మరి నేనెందుకు బాధపడాలి?

మా తండ్రిగారు పల్లెటూరి ప్రాంతములో పాస్టరు గా దేవుని సేవచేస్తూ ఉండటం మూలాన మా ఇంట్లో ప్రతి దినం క్రమం తప్పకుండా ఉదయం, సాయంత్రం జరుగు కుటుంబ ఆరాధనల వలననైతేనేమి, ఎక్కువగా చదువుకున్నది క్రైస్తవ విద్యాసంస్థల్లో అవటం వల్లనైతేనేమి, ఉద్యోగం చేస్తూ ఉన్నది కూడ క్రైస్తవ విద్యాసంస్థలు కావటం వల్లనైతేనేమి, క్రీస్తు ప్రభువుని గురించి కొంతమేరకు తెలుసుకునే అవకాశం కలిగింది. ప్రతి ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందు జరిగే ప్రార్థనల్లో ప్రతి ఉపాధ్యాయుడు 10 లేక 15 నిమిషాలు దేవుని వాక్యం బోధించటం తప్పనిసరి. ఆలాగున కొద్దికొద్దిగా దేవుని వాక్యపరిచర్య కూడా అలవాటయింది. బాపట్ల వెళ్ళాక కూడా పాఠశాల ప్రార్థనల్లో వాక్యం చెబుతూ ఉండేవాడిని. ఆలాగున 1971 సంవత్సరం జూలై నెల నుండి 1972 సంవత్సరం మార్చినెల వరకు దినములు చీకటి దినములవలె మౌనంగా గడచిపోయినవి.

1972 సంవత్సరం మార్చినెలలో ఒకరోజు ఉదయాన్నే బాపట్ల బాప్టిస్టు సీయోను దేవాలయపు పాస్టరు గారైన రెవ.ఆర్.ఇమ్మానుయేలు గారు మా ఇంటికి వచ్చి "మాస్టరుగారు! వచ్చే గుడ్‌ఫ్రైడే రోజున క్రీస్తు ప్రభువు సిలువపై పలికిన ఏడు మాటలలో ఒక మాట గురించి మీరెందుకు మాట్లడకూడదు?" అంటూ "మీకు ఇష్టమైతే 'నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు' అనే రెండవ మాటపై మాట్లాడండి" అని అడిగారు. పల్లెటూరి నుండి వచ్చిన నేను ఎందరో విద్యాధికులు కలిగియున్న బాపట్ల సంఘంలో వాక్యం చెప్పగలనా? అని ఒకవైపు సంశయిస్తూనే పెద్దలు పాస్టరుగారే స్వయంగా వచ్చి అడిగితే కాదనలేక సరే అన్నాను. అన్నానే గానీ లోపల భయం భయంగానే ఉంది. ఆరోజు మొట్టమొదటి సారిగా బాపట్ల తెలుగు బాప్టిస్టు సీయోను మందిరములో నేను చేసిన వాక్య పరిచర్య ద్వారా సంఘములో అనేకుల దృష్టిని ఆకర్షించగలిగాను. మరి కొందరైతే ఆరాధన అనంతరం నా దగ్గరకు వచ్చి, నా గురించి అడిగి తెలుసుకొని వెళ్ళారు. అప్పటినుండి సంఘకాపరి రెవ.ఆర్.ఇమ్మానియేలు గారు అప్పుడప్పుడు సంఘములో వాక్యపరిచర్య జరిగించే

అవకాశం కల్పిస్తూ ఉండటం వలన క్రమక్రమంగా సంఘంలో పెరుగుచున్న ఆదరణను చూచి నేను అనామకున్ని లేక పేదను అనే నూన్యతా భావం మెల్లి మెల్లిగా నా నుండి దూరం కావడం ప్రారంభించింది.

అనేకమంది దైవజనుల యొక్క ఆదరణ, ప్రభువు బిడ్డల పరిచయాలు – నేను పేదవాన్ని అనే భావాన్ని మరచిపోయేలా చేసి నాలోని నూన్యతా భావ నిర్మూలనకి కారకులయ్యారు.

దైవజనుల సాంగత్యము, ప్రభువు బిడ్డల సహ వాసమే నాకు ఇంత కల్గిస్తే – ఇక ప్రభువే దిక్కని ఆయన పైన ఆధారపడి అహర్నిశలు ఆయన సాన్నిధ్యంలో జీవిస్తే క్రీస్తులో ఉన్న వారికి ఏ మేలు కొదువైయుండదు అనే మాట అక్షర సత్యము అని ఖండితముగా నిరూపించవచ్చు. అందుకే ప్రశ్నిస్తున్నాను ఓ పేదా! ఓటమి నీదా? అని. **(సశేషం)**

## ది డే ఆఫ్ మిషన్, నెల్లూరు

నెల్లూరు బి.సి. ఆసుపత్రి చాపల్ (చిన్న స్థలము) నందు బేర్ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యములో 2011 మార్చి 24వ తేది ఉదయం పది గంటలకు “ది డే ఆఫ్ మిషన్” కార్యక్రమము జరిగినది. నెల్లూరు పట్టణములోని పలుసంఘాల నుండి మిషనరీ శ్రేయోభిలాషులు హాజరైనారు. మరియు బాప్టిస్టు మిషన్ ఆసుపత్రిలో నిస్వార్థ సేవచేసి రిటైరయి అరవై, డెభై సంవత్సరాల వయస్సులో షుగర్, బి.పి., హార్ట్ కంప్లెయింట్ కల్గిన కొంతమంది ఎంతో ఓపికతో వచ్చి మైకు ముందు నిలబడలేని స్థితిలో వణుకుతూ మెల్లని స్వరముతో మిషనరీలు చేసిన సేవను గురించి చెప్పడము శ్లాఘించవలసిన సంఘటన, దేవుడు వారిని నడిపించినందుకు దేవునికి వందనములు.

2000 సంవత్సరములో ప్రారంభించబడిన బేర్ బాప్టిస్టు చర్చి యొక్క సేవా పరిచర్యలో భాగంగా 2007 సంవత్స రంలో ది డే ఆఫ్ మిషన్ మొదటిసారిగా ప్రారంభించబడినది. నాటినుండి నేటివరకు ప్రభువుకృపలో ప్రతి సంవత్సరము మార్చి 24వ తేది జరిగించబడుతున్నది.

దీని ముఖ్య ఉద్దేశ్యము మన దేశమునకు నూరు సంవత్సరల క్రితం క్రైస్తవ మిషనరీలు వచ్చి విద్య, వైద్య, సువార్త సేవా కార్యక్రమాలు చేపట్టి బోర్డింగులు, హాస్టల్స్, బడులు, గుడులు, ఆసుపత్రులు, కాలేజీలు స్థాపించి అంటరాని వారిగా ఉన్న జనాంగాన్ని ప్రేమించి యేసుప్రేమను చాటి, విద్యాభిక్ష పెట్టిన మిషనెరీలను, వారి సేవను గుర్తుచేసు కొని వారికొరకు ఒక క్రొవ్వొత్తిని వెలిగించడం, వారి గురించి తెలిసినవారు చెప్పిన విషయాలు వినడం, ఒక కార్యక్రమముగా జరిగించబడుతుంది. దైవజనుని చేత వాక్య పరిచర్య జరుగుతుంది.

అనంతరం రెవ. డేవిడ్ దయాసాగర్ గారి ప్రార్థన, ఆశీర్వాదములతో కార్యక్రమము ముగిసింది.

కె.జె.డబ్ల్యు. జయకుమార్



7

# లోకంతీరు

లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింప కుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. 1 యోహాను 2:15. లోకమంటే ఏంటి? లోకములో ఏమి దొరుకుతాయి? లోకము మనకు ఏమి ఇస్తుంది? ప్రతి మనిషిని నడిపించేది వారి ఆలోచనా విధానమే. దేవుని గురించి ఆలోచిస్తే దేవుడే నడిపిస్తాడు. లోకము గురించి ఆలోచిస్తే లోకమే మనిషిని నడిపిస్తుంది. లోకమంటే మనుష్యులే. అంటే మనిషి పుట్టిన దగ్గర్నుండి ఈ లోకంలో మనుష్యుల మధ్య జీవించాలి. ఇష్టమున్నా లేకపోయినా జీవించాలి, ఈ లోకంలో జీవించటం ఇష్టం లేకపోతే చనిపోవాలి. మనుష్యుల మధ్య నుండి పారిపోయి తలదాచుకోవడానికి వేరే లోకం లేదు. కాబట్టి లోకంలో అంటే రకరకాల మనస్తత్వాలు కలిగిన మనుష్యులు, వారు వ్యక్తపరిచే రకరకాల భావాల మధ్య జీవించేటప్పుడు చాలామందికి ఈ లోకంతీరు నచ్చదు. అలా నచ్చనప్పుడు, ప్రత్యామ్నాయం ఏమి కనబడనప్పుడు, ఈ లోకంలో జీవించలేక ఆత్మహత్యలు చేసుకునే వారు చాలామంది ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకునే ధైర్యంలేని వారు రోజూ చస్తూ బ్రతుకుతుంటారు. దీనంతటికీ కారణం దేవున్ని ఎరుగకపోవడమే! ఈ లోకంలో ధైర్యంగా జీవించాలి అంటే ఖచ్చితంగా ప్రతిమనిషి దేవున్ని వెతకాల్సిందే. ఎవరైతే దేవున్ని వెదకటం ప్రారంభిస్తారో వారికి దేవుడు తన్ను తాను తెలియజేసుకుంటాడు. అప్పుడు దేవుడు వారికి సమాధానకరమైన జీవితం దయచేస్తాడు.

ప్రతి మనిషిని భయపెట్టేది భవిష్యత్తు. భవిష్యత్తు మొత్తం పూలపాన్పులా ఉండాలి అని అందరూ కోరుకుంటారు. బంగారు భవిష్యత్తు కోసం రకరకాల ప్రణాళికలు తయారు చేసుకుంటారు. జీవితకాలం మొత్తంలో మనిషి తన సాయ శక్తులా కష్టపడే కాలం 40 సంవత్సరాలు. అంటే సగటున 20 సంవత్సరాల ప్రాయం మొదలుకొని 60 సంవత్సరాలు వచ్చేవరకు మనిషి కష్టపడుతూనేవుంటాడు. దేవుడు కొన్ని లక్షలమంది ఇశ్రాయేలీయులని అరణ్యములో నడిపించిన కాలము 40 సంవత్సరాలు. ఈ 40 సంవత్సరాలు వాళ్ళు ఏమి కష్టపడలేదు, పంటలు పండించలేదు, డబ్బు సంపాదించ లేదు. వాళ్ళ బట్ట చినగలేదు, కాలు వాయలేదు, 40 సంవత్సరాలు దేవుడు వారిని పోషించాడు. వాళ్ళు ఏది అడిగితే అది దేవుడు వారికిచ్చాడు. అయితే వారిలో అవిధేయులైన వారు, అవిశ్వాసులు అరణ్యములోనే చనిపోయారు. దేవుడు ఇశ్రాయేలీయులకు చేసిన వాగ్ధానాన్ని బట్టి వారిని ఐగుప్తు దేశము నుండి కనాను దేశమునకు వారికి ఇష్టమున్నా లేకపోయినా నడిపించాడు. ఇప్పుడైనా దేవుడు ప్రతి ఒక్కరిని నడిపించడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాడు. అయితే మనిషి ముందుగా దేవున్ని గుర్తించాలి. తన జీవితంపై దేవుని యొక్క అజమాయిషీని స్వచ్ఛందంగా అంగీకరించాలి. అప్పుడు మాత్రమే దేవుడు ఒక మనిషిని సరైన దారిలో నడిపిస్తాడు.

అయితే మనిషి ఈ లోకంలో జీవించినంత కాలంలో దేవునికి తన జీవితం మీద ఇచ్చే అధికారం చాలా తక్కువ. తనకు అసాధ్యమైన పరిస్థితుల్లో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో మాత్రమే దేవున్ని ఆశ్రయించటం జరుగుతుంది. ఎక్కువగా నయంకాని జబ్బుల గురించో, బిడ్డలు లేకపోతేనో, చావుబ్రతుకుల మధ్య వుంటేనో దేవుని దగ్గరకు వస్తారు. చాలామంది అపోహ కూడా అదే! ఎంతో అవసరమైతే తప్ప దేవుని దగ్గరకు వెళ్ళకూడదేమో అనుకుంటారు. దేవున్ని చర్చి వరకే పరిమితం చేస్తారు. వారానికి ఒక్కరోజు చర్చికి వెళ్ళి, కళ్ళు మూసుకొని ప్రార్ధన చేసుకొని, ఆ వారంలో వాళ్ళు చేసిన పాపాలు ఒప్పుకొని, చందా వేసి రావడంతో దేవునితో వాళ్ళకున్న సంబంధం ముగుస్తుంది. మళ్ళీ వారం తర్వాత దేవుని దగ్గరకు వెళ్తారు. ఈ లోపల అనుకోని అవాంతరం ఏదైనా వస్తే తప్ప దేవుడు గుర్తుకు రాడు. అయితే మనిషి ఎలా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు? ***"కాబట్టి మీరు ఈ నా మాటలను మీ హృదయములోను, మీ మనస్సులోను ఉంచుకొని వాటిని మీ చేతులమీద సూచనలుగా కట్టుకొన వలెను. అవి మీ కన్నుల నడుమ బాసికములుగా ఉండవలెను. నీవు నీ యింట కూర్చుండునప్పుడు, త్రోవను నడుచునప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు వాటిని గూర్చి మాట లాడుచు, వాటిని మీ పిల్లలకు నేర్పి నీ యింటి ద్వారబంధముల మీదను, నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను" ద్వితీ. 11:18-20***. ఈ వాక్య ప్రకారము చూస్తే మనిషి దేవుని గూర్చి ఆలోచించని సమయమే పేర్కొనలేదు. కూర్చున్నప్పుడు, నడుచునప్పుడు, పండుకొనునప్పుడు, లేచునప్పుడు వాటిని గూర్చి మాట్లాడాలి అంటే అర్ధం. దేవుడు ఎప్పుడూ మన హృదయములోనే ఉండాలి అని దేవుడు కోరుకుంటున్నారు. మరి నేటికాలంలో అది జరుగుతుందా? సామాన్యుల సంగతి

సరే! సంఘాన్ని నడిపించాల్సిన సంఘకాపరులుగాని, సువార్తికులుగాని అలా చేస్తున్నారా?

తన గురించే మనిషి ఆలోచించాలి అని దేవుడు కోరుకుంటుంటే, మరి మనిషి ఏం కోరుకుంటున్నాడు? తన గురించే తాను ఆలోచించుకుంటున్నాడు. ప్రతీదీ తనకు అనుకూలంగా జరగాలని, ప్రతి మేలు తనకే జరగాలని కోరుకుంటున్నాడు. స్వార్థం మనిషిని దేవుని నుండి దూరం చేస్తుంది. **'నేను' 'నాది'** అనుకోవడం వలన మనిషి జీవితంలో దేవునికి ప్రాముఖ్యత లేకుండా పోతుంది. మనిషి తల్లి గర్భంలో నుండి పరిపూర్ణ ఆరోగ్యవంతుడుగా జన్మించిన తర్వాత **'నేను'** అనుకొనేంత వయస్సు వచ్చేవరకు జీవించి ఉండటమే దేవుని కృప. శరీరములోని అవయవాలన్నీ సరైన స్థానంలో ఉండి సరిగ్గా పనిచేయగలగటమూ దేవుని కృపే. కుంటివారిగా, గ్రుడ్డివారిగా, మూగవారిగా, చెవిటివారిగా, బుద్ధిమాంద్యము గలవారిగా పుట్టించకుండా ఉండటం దేవుని కృపే కదా! ***"మానవునకు నోరిచ్చినవాడు ఎవడు? మూగవానినేగాని చెవిటివానినేగాని దృష్టిగలవానినేగాని గ్రుడ్డివానినేగాని పుట్టించినవాడెవడు? యెహోవానైన నేనే గదా!" నిర్గమ. 4:11.*** మరి దేవుడు తన కృపాకనికరములతో మనిషిని పరిపూర్ణ మానవునిగా పుట్టించిన తర్వాత, ఆ మనిషి తను వ్యక్తిగతంగా ఆ స్థాయికి, అంటే **'నేను'** అనుకొనగలిగే స్థాయికి రావడానికి దేవుడే కారణము అని గుర్తెరగకపోవడం వలన **'నేను'** అన్న స్థాయిని తనకు తను అన్వయించుకుంటున్నాడు. అంటే ఆ **'నేను'** అనుకొనగలిగే స్థాయికి రావడానికి తనే కారణం అనుకుంటున్నాడు.

**'నేను'** అనుకొనే స్థాయికి వచ్చినప్పటి నుండి మనిషి జీవితం ప్రారంభమవుతుంది. అప్పటి నుండి తన జీవితానికి సంబంధించి భవిష్యత్ ప్రణాళికలు వేసుకుంటుంటాడు. ఏమి చదవాలి? ఏ పని చేయాలి? ఏలాంటి వారిని పెళ్ళి చేసుకోవాలి? ఎలాంటి ఇల్లు కట్టాలి? డబ్బు ఎలా కూడబెట్టాలి? చనిపోయే వరకు చీకూ చింతా లేని జీవితం ఎలా జీవించాలి? అన్న ప్రణాళికలు వేసుకోవడంతోనే జీవితం మొత్తం సరిపోతుంది. ఒక్కొక్కరు ఒక్కో నిర్ణయం తీసుకుంటారు. కొంతమంది బాగా చదివి, మంచి ఉద్యోగం చేస్తూ, డబ్బు సంపాదించి, పెళ్ళి చేసుకొని, ఇల్లు కట్టుకొని, డబ్బు కూడబెట్టుకొని దిగులు చింతా లేకుండా ఉండాలని కోరుకుంటారు. అలాగే కొంతమంది వ్యాపారం చేసి ఇవన్నీ పొందాలి అనుకుంటారు. కష్టపడి సంపాదించటం ఇష్టంలేని వారు అక్రమ మార్గాల ద్వారా డబ్బు సంపాదించి ఇవన్నీ పొందాలనుకుంటారు. కాబట్టి మనిషి అంతిమ లక్ష్యం సుఖవంతమైన జీవితం జీవించటం. అందుకు మనిషి ఎన్నుకొనే మార్గం డబ్బు. దేవుడు తనకు ప్రత్యామ్నాయంగా సృష్టించుకున్న డబ్బు వైపే మనిషి మొగ్గు చూపుతున్నాడు. అందుకు కారణం మనిషి దేవుడిని హృదయపూర్వకంగా నమ్మకపోవడమే.

మనిషికి విలువ ఇవ్వడానికి దేవునికి ఎలాంటి కారణము లేదు. కేవలం తన ప్రేమనుబట్టి, కృపనుబట్టి, జాలినిబట్టి మాత్రమే మనిషికి దేవుడు ఎంతో విలువ ఇస్తున్నాడు. ఎంత విలువ ఇస్తున్నాడంటే ఒక మనిషి మొరనుబట్టి భూమిని ఒకరోజంతా తిరగనివ్వకుండా చేశాడు (యెహోషువ 10:12-14). దేవుడు మనిషికి ఎంత విలువ ఇచ్చాడో బైబిల్లో వ్రాయబడిన ఈ వాక్యాన్ని చూస్తే అర్థమవుతుంది **"నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసియున్నావు. మహిమ ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతి పనులమీద వానికి అధికారమిచ్చియున్నావు"** కీర్తనలు 8:3-6. అయితే వాస్తవానికి ఈ భూమి మీద మనిషి స్థితి ఏంటి? బైబిలు ప్రకారం చూస్తే మనిషి యొక్క స్థితి ఈ విధంగా వర్ణింపబడింది. "సర్వశరీరులు గడ్డిని పోలినవారు" (1పేతురు 1:24) "మనుష్యులు వట్టి నీడ వంటివారై తిరుగులాడుదురు" (కీర్తనలు 39:6), "మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమై పోవు ఆవిరింటివారే" యాకోబు 4:14. "మనుష్యుడు ఏపాటివాడు? అతని ఘనపరచనేల? అతని మీద నీవు మనస్సు నిలుపనేల?" యోబు 7:17.

ఇదీ! భూమి మీద మనిషి యొక్క పరిస్థితి. అయితే మనిషి తన స్థితి ఏంటో తెలుసుకోలేక, ఈ గడ్డివంటి, నీడవంటి, ఆవిరివంటి జీవితానికి అత్యున్నతస్థానం కల్పించుకొని దేవుని కృపలేనిదే తనకు బ్రతుకు లేదు అని గ్రహించకుండా చివరికి దేవుడే లేడు అన్న స్థితికి దిగజారిపోయాడు. ఇలాంటి మనిషి భూమి మీద బ్రతకడానికి పడే పాట్లకు ఎవరు కారణం? తనకు జరిగే కీడుకి, అనర్థాలకి ఎవరు కారణం? ఖచ్చితంగా ఎవరికి వారే కారణం. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. దేవున్ని హృదయపూర్వకంగా నమ్మలేకపోవడమే ముఖ్యమైన కారణం.

**(సశేషం)**



!

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

హయ్యరుగారికి వయోభారము పెరుగుచున్నది కనుక ఎక్కవ కాలము ఇండియాలో సేవచేయలేక పోవచ్చునని గ్రహించిన ష్మిట్ గారు త్వరలోనే తెలుగు భాషయందు మంచి ప్రావీణ్యము సంపాదించాడు. అంతేకాదు తాను గడియారాలు, కుట్టుమిషనులు బాగుచేసి, ఆ వచ్చిన డబ్బును సంఘపు పని కొరకు ఉపయోగించి, హయ్యరు గారిలోని నిరాశను కొంతవరకు తొలగించినాడు. అయినా అమెరికా నుండి అనుకున్నంత మేరకు ఆర్థిక సహాయమందక పోవుట హయ్యరు గారిని నిరాశ, నిస్పృహలకు గురిచేసింది. ప్రభువు తన సంస్థను నాశనము కానీయడు కదా! గుంటూరులోని జిల్లా జడ్జి మోరిస్ గారు ప్రతి నెలా ఇరవై రూపాయలు అసిస్టెంట్ కలెక్టరు గారు పది రూపాయలు, హయ్యరు గారికి అందజేసేవారు. అవి పనివారల జీతములకు ఇచ్చేవారు. ఆ దినములలో ఒక బోధకుని నెలసరి జీతము పదిహేను రూపాయలు. ఆ జీతమే గొప్ప! దవిళేశ్వరమునందలి ఆంగ్ల ఉద్యోగులు పదమూడు వందల రూపాయలు అందజేసిరి. వారిలో కెప్టెన్ టేయిరల్ ముఖ్యుడు. విశేషమేమనగా నరసాయపాళెం (1872), ఆదిపూడి (1873), వరహాపురం (1872), వేమూరు (1873), తూములూరు (1875), ఈపూరు (1875), కొల్లూరు (1875), కూచిపూడి (1876), అమృతలూరు (1877), కుంకలగుంట (1872), ధూళిపూడి (1875) లలో సంఘములు స్థాపించబడినవి. 1880 చివరి నాటికి లూథరన్ సంఘ సభ్యత్వం (1875 లో 2845 మంది) 5423మంది కి విస్తరించింది. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త చేసే కార్యములు ఈ విధముగా ఉంటాయి.

రాజమండ్రి ప్రాంతములో గొప్ప సేవ చేసిన తెలుగు పాస్టర్లను గూర్చి కొంతవరకు తెలుసుకొనుట అవసరము. తోట జోసఫ్‌గారి జన్మస్థలము గుంటూరు. వీరు హయ్యరుగారి ద్వారా యేసుప్రభుని గూర్చి సవిస్తారము గా తెలుసుకున్నారు. గ్రానింగ్ దొరగారి ద్వారా బాప్తీస్మము పొంది, రాజమండ్రి ప్రాంతములో గొప్ప సేవ చేశారు. అదే విధముగా పల్నాడు నివాసియైన నేలప్రోలు పాలస్ గారు కూడ హయ్యరుగారి ద్వారానే రక్షింపబడి గ్రానింగ్, యునాంగస్ట్ల దగ్గర వేదవిద్యాభ్యాసము గావించిరి. పాలస్ గారి మామ మాలపాటి జాన్‌గారు. ఆయన పల్నాడులోని మొదటి క్రైస్తవుడు. ఆయన భీమవరము, నర్సాపురము ప్రాంతములలో గొప్ప సేవ చేశాడు. వేల్పూరులో మిషను యిల్లు కట్టించినాడు. పాలస్‌గారు, జోసఫ్ గారు హయ్యరు గారు శిష్యులే! సువార్త సేవలో ఎన్నో కష్టములను, బెదిరింపులను ఎదుర్కొనిన ధీశాలురు. ఈ ప్రాంతములో వారు దర్శించని గ్రామమంటూ లేదు. పాలస్‌గారు 85 గ్రామములలో సువార్తను ప్రకటించి సుమారు రెండు వేల ఐదు వందల మందిని రక్షించారు. క్రీ.శ.1897లో పాలస్ గారు, 1899లో జోసఫ్ గారు మరణించినారు. తెలుగునాట మొదటి లూథరన్ పాస్టర్లైన వీరి మరణము క్రైస్తవ సంఘాభి వృద్ధికి తీరని లోటు.

హయ్యరుగారు 1870లో పశ్చిమగోదావరి జిల్లాలోని వేల్పూరు, పాలకొల్లు, నర్సాపురము, ఆగర్తి పాలెము, జగన్నాదపురము, మొదలగు గ్రామములకు పల్లకి మీద వెళ్ళి సేవచేసిరి. పడవమీద కూడా ప్రయాణించారు. ఈ గ్రామములలో సుమారు 102 మందికి బాప్తీస్మమిచ్చారు. ష్మిట్‌గారు హయ్యరుగారు అడుగుజాడలలో నడిచి సేవచేసిరి. తరువాత బెక్కరుగారు కూడా రాజమండ్రి ప్రాంతములో ఎంతో సేవచేసిరి. వేల్పూరు ప్రజలకోరిక మేరకు హయ్యరుగారు అచ్చట ఓ మిషను బడిని స్థాపించినారు. తదుపరి నర్సాపురమును దర్శించి, అక్కడ వాక్యమును బోధించినారు. అనంతరము ఆగర్తిపాళెము వెళ్ళి, ఇర్మియా గారితో కలిసి పనిచేశారు. తరువాత జగన్నాధపురము వెళ్ళి అక్కడ ఒకపాఠశాలను స్థాపించినారు. మరలా వేల్పూరు వెళ్ళి సుమారు 25 మంది పెద్దలకు బాప్తీస్మమిచ్చారు. ష్మిట్ గారు పశ్చిమ గోదావరి జిల్లాలోని వీరవాసరము,

విస్సాకోడేరు, భీమవరము, మహా దేవపట్టణములలో సువార్త ప్రకటించారు. మహాదేవపట్టణములో అద్దంకి అబ్రహాము ఆయన భార్య శారమ్మ, కుమారుడు ఇస్సాకు బాప్తీస్మము పొందిరి. ఇది భీమవరము ప్రాంతపు పనికి ప్రారంభము. మన హయ్యరు గారు గ్రామగ్రామము తిరిగి, సువార్తను ప్రకటించుచు, అనేకులకు బాప్తీస్మములిచ్చుచుండిరి. అలుపెరుగని హయ్యరు గారికి సహాయము చేయుటకై కోపెన్ హేగన్ నుండి ( డెన్మార్కు ) ఐవర్ పౌల్సన్ అను మిషనరీ వచ్చెను. హయ్యరుగారు ఆయనకు ఆర్డినేషన్ (గురు అభిషేకము) నిచ్చి, సేవలో ఉపయోగించుకొనిరి. ఆర్డినేషన్ కార్యక్రమములో జోసఫ్, పాలస్ గార్లు వేదపఠనము గావించుటలో సహాయపడిరి. జడ్జి మోరిస్ గారు, సబ్ కలెక్టరు టైలరు గారు ఎంతగానో ఆర్థిక సహాయమందించి నారు. పల్నాటి ప్రాంతములో యునాంగస్టుగారు 350 మందికి బాప్తీస్మములిచ్చినారు. దేవుని రాజ్యసువార్త ఎంతగా విస్తరిస్తున్నదో చూడండి. ప్రతి మిషనరీ ఈ విధముగా పనిచేస్తే రక్షణలేని దేశప్రజలు రక్షింపబడుటకు ఎంతో కాలము పట్టదని హయ్యరుగారు తన ఆశాభావము వ్యక్తము చేసినాడు. వైద్యవిద్యను కూడా సేవలో ఒక భాగముగా ఉపయోగించాడు హయ్యరుగారు. రాజమండ్రి (1845), సామర్లకోట, మురమండ (1850), జేగూరుపాడు, అమలా పురం, గౌరీపట్టణం, వేల్పూరులు (1870), నరసాపురం (1870), పాలకొల్లు (1870), ఆగర్తిపాళెం (1870), జగన్నాధపురం (1870), లొల్ల ,పేరవరంలలో హయ్యరు గారు సంఘములను, బడులను స్థాపించారు.

హయ్యరుగారి సేవా ఫలితముగ ఒక సంవత్సర కాలము (1870)లో రాజమండ్రి ప్రాంతములో ఏడుబడులు స్థాపించబడినవి. సుమారు 100 మందికి పైగా బాప్తీస్మము లివ్వబడినవి. సంఘసేవ ఎంతగానో విస్తరించినది. క్రిస్మసు పండుగలు ఎంతో ఘనముగా జరుగుచుండెడివి. జడ్జిమోరిస్ గారు క్రిస్మసు దినము తరువాతి సోమవారమున రెండు వందల మందికి భోజనము కాయగూరలు, మాంసముతో కూడిన విందు చేశారు. టైలర్ గారు, వారి కోడలు సహకారముతో క్రైస్తవులకు బట్టలిచ్చుట, పండ్లు పెద్దలకు చిన్నలకు పంచుట, విద్యార్థులకు పుస్తకములు పంచుట జరిగినది. క్రిస్మసు దినమున ఐదుగురు పెద్దలకు బాప్తీస్మము లివ్వడినవి. మరియు అదే రోజున రెండు వివాహములు కూడా జరిపించబడినవి. పదహారు సంవత్సరముల వయస్సు గల ముగ్గురు బాలురకు షేల్స్‌విగ్‌లోని మిషను స్నేహితులు సహకార మందించారు. జనవరి 22, 1871లో జనరల్ కౌన్సిల్ చేత ఏర్పాటు చేయబడిన నాల్గవ మిషనరీ రెవ.ఐవర్ కె. పాల్సన్ రాజమండ్రి వచ్చెను. రాజమండ్రిలో సేవ విస్తరించుటకు వాలట్‌గారి తర్వాత గ్రానింగ్ గారు ముఖ్యులని చెప్పవచ్చును.

**10. అమెరికాను చివరి ప్రయాణము (1871)**

హయ్యరుగారు, గన్‌గారు, యునాంగస్టు గార్ల తరువాత నాల్గవ మిషనరీగా పాల్సన్‌గారు వచ్చినారు. వీరి ద్వారా రాజమండ్రిలో గొప్ప సేవ జరిగినది. హయ్యరు గారు తన పనిని ష్మిట్‌గారికి (పాల్సన్‌గారు సహాయకులు) అప్పగించి, అమెరికాకు తిరిగి వెళ్ళవలయునని నిశ్చయించు కొన్నారు. అనుకున్నదే తడవుగా జనవరి 30,1871న ప్రయాణమైనాడు. 'నవశకము' అనే ఓడ కాకినాడ నుండి ఇంగ్లాండు బయలు దేరుతున్నదని వినిన హయ్యరు కాకినాడ నుండి తన ప్రయాణము సాగించినాడు. ఓడ ప్రయాణములో కూడ నావికులకు సువార్త ప్రకటించినాడు. సువార్తను ప్రకటింపకపోయినచో నాకు శ్రమ అంటే ఇదియేనేమో! అవిధేయుడైన కారల్ గోల్డెన్ అను యువకుని ప్రేమతో చేర్చుకొని, అతని జీవితమును మంచిగా మార్చినాడు. ఓడ కెప్టెన్‌కు ఫ్రెంచి భాష నేర్పించినాడు. 1871 జూన్ 12వ తేదీన ఇంగ్లీషు ఛానల్ చేరినాడు. జూలై 10 వతేదీకి బాల్టిమోర్ చేరినాడు. అక్కడ తన స్నేహితుడైన మోరిస్ గారిని దర్శించినాడు. 78వ సంవత్సరములో కూడ చెక్కు చెదరని ఆయన ఆరోగ్యమును చూచి మోరిస్ గారు ఆశ్చర్య పోయినారు. ఆయనలోని ఉత్సాహముగాని, కంటిచూపు గాని, తగ్గకపోవుట పలువురిని ఆశ్చర్యపరచినది.

**(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్, C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"T.V** కార్యక్రమం '**శుభవార్త**' **T.V** ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536, సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in



ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,

GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)



**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

*For your*
**VIDEO & AUDIO NEEDS VISIT JAKIE DIGITALS, VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తికుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



క్విజ్

# మే నెల ప్రశ్నలు 74

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1. యెషయా 7:12 ప్రకారము ఆహాజు – దేవుని శోధించుట లేదను మాట నిజమా? మీ జవాబునకు ఆధారమేమి? ఇదే యెషయా 7:17లో అష్షూరు రాజు ప్రసక్తి ఎందుకు?**

**2. యెషయా 8:12లో చెప్పబడిన బందుకట్టు అనగా నేమి?**

## ఏప్రిల్ నెల ప్రశ్నలకు జవాబులు:

**1. గొమొఱ్ఱా జనుల దేవుడు ఎవరు?**
**జవాబు :** యెషయా 1:10లో ప్రవక్త – 'మన' అని అన్నారు. గనుక గొమొఱ్ఱా దేవుడు యెహోవాయే!

**2. జనాధిపతిగా నియమింపబడుటకు కావలసినదేమి?**
**జవాబు:** యెషయా 3:7లో ఆహారము, వస్త్రము లేకపోవుట అనగా పేదవాడు అనర్హుడు.

**జవాబులు ప్రతి నెల 15 తేది లోపల మాకు చేరవలయును.**

**జవాబులు ప్రయత్నించినవారు :**
**శ్రీమతి బి. ఆనిమేరి ( హైదరాబాదు)**
**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసరావుపేట)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**

## ఈ నెల పోషకులు :

**మార్చి 14 నుండి ఏప్రిల్ 22, 2011 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| రెవ. యస్. దేవదానం | రాయగడ, ఒరిస్సా | 3500 |
| శ్రీ వై.యస్. పురుషోత్తమ రెడ్డి | పులివెందుల | 3000 |
| రెవ. విజయకుమార్ | బొబ్బిలి | 2000 |
| శ్రీచెట్టిపల్లి ఈనక్ డేవిడ్ | హైదరాబాద్ | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 2000 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 2000 |
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 2000 |
| డా॥పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 2000 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 2000 |
| శ్రీమతి నాగేశ్వరి భాస్కర్ | హైదరాబాదు | 2000 |
| శ్రీ జడ్.సి.దేవదానము | కర్నూలు | 1000 |
| శ్రీ మణిబాబు – స్నేహ | ఒంగోలు | 1000 |
| శ్రీ నిమ్మగడ్డ సాల్మన్‌రాజు | విజయవాడ | 1000 |
| శ్రీ హ్యారీ బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| అపో.బి.వి.ఎబినైజరు | హైదరాబాదు | 500 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీమకుర్తి | 500 |
| శ్రీమతి లీలావతి జాషువ | ఒంగోలు | 500 |
| కుమారి జయశీలిని | ఒంగోలు | 500 |
| శ్రీమతి సిరివెల్ల శ్యామలా దేవి | కొత్తపట్నం | 500 |
| శ్రీ వరప్రసాదరావు | శ్రీహరికోట | 500 |
| శ్రీ యన్. జయకుమార్ రావు | విశాఖపట్నం | 350 |
| రెవ. మద్దిరాల బోయజు | ఒంగోలు | 300 |
| శ్రీమతి ఇందిరా డేవిడ్ | ఒంగోలు | 300 |
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 300 |
| శ్రీ మణికుమార్ | ఒంగోలు | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| రెవ. ఎ.జి. యేసురత్నం | ఒంగోలు | 200 |
| రెవ. నక్కా రంగారావు | హైదరాబాదు | 200 |
| శ్రీమతి రత్నకుమారి హానోక్ | కరీంనగర్ | 200 |
| శ్రీమతి విక్టోరియా | ఒంగోలు | 200 |
| శ్రీ లూక్ ఆనంద్ | ఒంగోలు | 200 |
| శ్రీ భానుమూర్తి గొల్లపల్లి | సంతనూతలపాడు | 200 |
| శ్రీ ఆర్తర్ ప్రసన్నకుమార్ | కర్నూలు | 200 |
| శ్రీశ్యామ్ సునీల్ | ఒంగోలు | 200 |
| శ్రీ దాసరి పురుషోత్తం | ఒంగోలు | 200 |
| శ్రీ యం. డేవిడ్ రాజు | ఒంగోలు | 200 |
| శ్రీమతి శారా అబ్రాహాం | కాకినాడ | 200 |
| శ్రీమతి కనికరమ్మ | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ ప్రభాకర్ | కావలి | 200 |

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు

**19**

గత పది సంవత్సరాలుగా హైదరాబాద్ ట్రిబ్యునల్‌లో నలుగుతున్న కోర్టు కాగితాలు సామ్యేలు దగ్గరే ఉన్నాయి. ఓ రోజు ఉదయాన ఆఫీసుకు బూదాల ప్రమీల వచ్చింది. ఆమెను చూచి అప్పటికి నలభై నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి. బయట రిక్షాలో ఆమె భర్త కూర్చొని ఉన్నారు. చిన్నతనంలో ప్రమీల ఇంటివారు సామ్యేలు ఇంటివారు క్లాపేటలో ప్రక్క ప్రక్కనే జీవించినా ఒకటే ఇల్లుగా ఉండేవారు. కాలం అందరిని దూరంగా తన ఇష్టం వచ్చినట్లు విసిరేసింది. రిక్షాలో ప్రమీల భర్త ఒంటరిగా కూర్చొని ఉన్నారు. ఆయన– నేను డేవిడ్. అనారోగ్యంతో ఉన్నాను అన్నాడు. యోగక్షేమాలు విచారించి నప్పుడు ప్రమీలకు ఒక్కతే కుమార్తె ముగ్గురు కుమారులు అని, ఇద్దరు కుమారులు అమెరికాలో, కుమార్తె పెనిమిటి జెబజ్ సామ్యేల్ హైకోర్టు లాయరు. నీ కేసు నా అల్లునికివ్వు. పని జరుగుతుంది అని చెప్పింది. కాని హైదరాబాద్ వెళ్ళిన తర్వాత ఆమె పెనిమిటి చనిపోయారు.

కొంత కాలం తర్వాత హైదరాబాద్ వెళ్ళారు సామ్యేలు. జెబజ్ కాగితాలు అన్నీ చూచి కేసు రెండు నెలలలో అయిపోవచ్చును అనిచెప్పారు. ఓ సంవత్సరం గడచినా ఎటువంటి పురోగతి లేదు. అప్పటినుండి సామ్యేలు మనసులో నిరాశ, వైరాగ్యము కల్గింది. అయినా క్రొత్తరకం ప్రార్థన మొదలుపెట్టాను.

నాయనా! షునేమీయురాలు ఎలీషా ప్రవక్తని ఎంతో ఆదరిస్తే ఆయన నీవు ఇంత శ్రద్ధాభక్తులు నాయందు కనపరచితివి. నీకు నేనేమి చేయవలెను? రాజుతోనైనను, సైన్యాధిపతితోనైనను నిన్ను గూర్చి నేను మాటలాడగోరుచు న్నావా? అని అడిగితే ఆమె ఏమి కోరుకోలేదు. తన శిష్యుడైన గెహాజి సలహా మేరకు ఆమెకు ఒకపుత్రుని దయచేశాడు. ఆ కుమారుడు చనిపోతే ఎలీషావచ్చి ప్రార్థించి బ్రతికించాడు. కొన్ని సంవత్సరాల తర్వాత ఇశ్రాయేలు దేశములో కరవు రాబోతుంది. నీవును నీ ఇంటి వారును ఎచట ఉండుట అనుకూలమో అచ్చటికి వెళ్ళమంటే, ఆమె ఫిలిష్తీయుల దేశము వెళ్ళింది. అక్కడ తన ముసలి భర్త చనిపోయాడు. సుమారు 15 సంవత్సరాల వయస్సున్న కుమారునితో ఏడు సంవత్సరాల తర్వాత ఇశ్రాయేలు దేశము వస్తే ఆమె ఆస్తంతా దాయాదులు కాజేశారు. కలెక్టరు ర్యాంకులో ఉన్న ఆఫీసర్లు అందరి దగ్గరకు న్యాయం కోసం తిరిగింది. ఎలీషా ప్రవక్త చనిపోవడం వల్ల చివరికి రాజుగారినే స్వయముగా చూడాలనుకొన్నది.

రాజు గారి దగ్గరకు తన కుమారునితో కలసి వచ్చేటప్పటికి ఆ దేశరాజు ఎలీషా చేసిన గొప్ప కార్యము లన్నింటిని నాకు తెలియజేయుమని ఎలీషా శిష్యుడు గెహజికి ఆజ్ఞ ఇచ్చియుండెను. ఎలీషా ఒక మృతునికి ప్రాణము తిరిగి రప్పించిన సంగతి రాజుతో చెప్తుంటే... ఈ షునేమీయురాలు ఎలీషా బ్రతికించిన తన కుమారునితో రాజు సముఖమునకు వచ్చింది. అప్పుడు గెహజి – నా ఏలినవాడవైన రాజా! ఆస్త్రీ ఇదే, మరియు ఎలీషా బ్రతికించిన ఈమె బిడ్డ వీడు అని చెప్పాడు. రాజు ఆస్త్రీని అడిగినప్పుడు ఆమె తన సంగతంతా రాజుకు చెప్పుకొన్నది. కాబట్టి రాజు ఆమె పక్షముగా ఒక ఆఫీసర్‌ని నియమించి ఆమె ఆస్థిమొత్తం ఆమె దేశము విడచినప్పటి నుండి నేటి వరకు భూమి ఫలించిన పంటయావత్తు ఆమెకు ఇప్పించాడు.

నాయనా! నాటికి నేటికి నీలో మార్పురాలేదు కదా! షునేమీయురాలి దేవుడవు, ఎలీషా ప్రవక్త యొక్క దేవుడవు, నా దేవుడవు నీవే కదా! డబ్బు విషయం కాదు. నాకు న్యాయము జరిగించు, చాలు. – అని ప్రార్థించటం ప్రారంభించాడు సామ్యేలు.

బెంగుళూరులో డాక్టరేటు పట్టా తీసుకొని కారులో వస్తున్న సామ్యేలుకు ఫోను వచ్చింది. హైదరాబాద్ ట్రిబ్యునల్ లో పెన్షన్ కోసం పెట్టుకొనిన కేసు సామ్యేలు పక్షంగా తీర్పు వెడలి వచ్చిందని.

ఈ కేసులో సామ్యేలుకు ఇంతవరకు కోర్టునుండి ఎటువంటి కాగితాలు రాలేదు. అసలు కేసును జడ్జిగారు తీసుకొనినట్లుగా కూడ తెలియదు. ప్రతివాది గవర్నమెంటు హాస్పిటల్ వారి దగ్గరనుండి కూడ ఎటువంటి ఆక్షేపణము కోర్టులో నమోదు చేయబడకుండా ఎలా తీర్పు వచ్చింది?

కనీసం కోర్టులో విచారణ మొదలైన తర్వాత అయిదారు సంవత్సరాలైనా జరుగుతుంది కదా! అని సామ్యేలు తన ఆఖరి కుమారుడైన నతనయేలును లాయరు జేబజ్ సామ్యేలు వద్దకు హైదరాబాద్ పంపించాడు.

నతనయేలు హైదరాబాద్‌లో బస్ దిగి జేబజ్ సామ్యేలు లాయరుగారి వద్దకు వెళ్తుంటే జేబజ్ సామ్యేలుగారే రోడ్డుమీద కనబడి "మీ నాన్నకు ఈ కోర్టు కాగితాలు పంపించాలని పోస్టాఫీసుకు వెళ్తున్నాను. ఇక నువ్వే ఈ కాగితాలు చేత పట్టుకొనిపో అని నతనయేలుకు కోర్టు కాగితాలు ఇచ్చి పంపించారు.

ఆ కాగితాలలో సామ్యేలు తన సంగతి యావత్తు పన్నెండు రోజులలోగా ప్రభుత్వాధికారులకు సాక్ష్యాలతో అందివ్వాలని తర్వాత ఆరు వారాలలో సామ్యేలుకు రావలసిన పెన్షన్, బకాయిలతో పాటుగా చెల్లించాలని ఉన్నది. ఆ కాగితాలు తీసుకొని వెంటనే సామ్యేలు హైదరాబాద్ వెళ్ళి జేబజ్ సామ్యేలు గారిని కలిసి "సార్! ఇది ఎలా సాధ్యం? నన్ను కోర్టుకు పిలువకుండా తీర్పు ఎలా వచ్చింది?" అని అడిగాడు. ఆయన తన రెండు చేతులు జోడించి – మీ దేవుడైన యెహోవా చేసినపని అని అన్నాడు నవ్వుతూ.

ఎలా సార్ అన్నాడు సామ్యేలు.

ఈ మధ్య గవర్నమెంటు వారికి 'సుస్తి' చేసి హైదరాబాద్‌లో ఉన్న జడ్జిలను, ప్రాసిక్యూటర్స్ వారిని అటు ఇటు తరలించారు. మాకు ఓ కొత్త జడ్జి వచ్చారు. మా పెద్ద లాయరుగారితో ఆయన మాట్లాడే సమయంలో 12 సంవత్సరాల నుండి కూడా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.

అప్పుడు జడ్జిగారు ఒక్క కేసు చెప్పమన్నారు.

నేను నీ కేసు నాకు గుర్తున్నంతవరకు చెప్పాను. ఆయన విని గమ్మున ఉన్నారు. తర్వాత నేను మా పెద్ద లాయరుగారిని ఏమి సార్? ఆయన విని గమ్మున ఉన్నారు. అని అడిగాను.

ఈ చిన్న చిన్న కేసులు పట్టించుకోరని నీతో ముందే చెప్పానుగా అన్నారు. నేను నిరుత్సాహపడ్డాను. కాని ఉదయాన్నే జడ్జగారు నన్ను పిలిపించి మరలా ఆ కేసు విషయం చెప్పమన్నారు. నేను నీ కేసు విషయం చెబుతుంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారు వచ్చారు.

ఇది ఏమి కేసు? దీని సంగతేమిటి? అని జడ్జిగారు పబ్లిక్‌ప్రాసిక్యూటర్ గారిని అడిగారు. అందుకు ప్రాసిక్యూటర్ గారు అదేమీ లేదు సార్! దానిని ముగించెయ్యండి అన్నారు.

వెంటనే జడ్జిగారు అక్కడికక్కడే అప్పుడే జడ్జిమెంటు ఇచ్చారు. ఇది నీదేవుడైన యెహోవా కార్యము అని అన్నారు. జడ్జిమెంటులో సామ్యేలుకు రావలసినదంతా ఆరువారాల లోపు గవర్నమెంటువారు చెల్లించవలసినదిగా ఉన్నది. ఒంగోలులో జిల్లా మెడికల్ ఆఫీసర్ గారిని కలిసి ఒక నకలు ఆయనకిచ్చాడు.

ఆరువారాల తర్వాత జిల్లా ఆఫీసుకు వెళ్తే దీనికి సంబంధించిన గుమస్తా కొత్తగా వచ్చిన ఓ క్రైస్తవ యవ్వనస్తుడు సామ్యేలును ఎగతాళిగా మాట్లాడాడు. క్రైస్తవుడు అయినందున వ్యధ కలిగింది.

నిదానంగా కాగితాలు కనిగిరి హాస్పిటల్ చేరాయి. అక్కడ హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఓ ముస్లిం యువకుడు చాలా ఆదరణగా మాట్లాడి సామ్యేలు గవర్నమెంటుకు చెల్లించవలసిన బాకీలు ఏమయినా ఉంటే అవి ఎలా ఆఫీసుకు చెల్లించాలో తెలుసుకోవడానికి కనిగిరిలోని సబ్ ట్రెజరీ అఫీసుకు తీసుకొని వెళ్ళాడు. అక్కడ ఓ క్రైస్తవ యవ్వనస్తుడు సామ్యేలు చొక్కాకి పెట్టుకొనిన యేసుక్రీస్తు అందరికి ప్రభువు అనిన బ్యాడ్జిని చూసి చాలా ఎగతాళిగా ఈ పాస్టర్లను వదలకూడదు. వారు కట్టవలసిన దంతా కట్టించాలని ఎగతాళి చేశాడు.

సామ్యేలుకు ఎవరైనా క్రైస్తవ యవ్వనస్తులు ప్రభుత్వ ఆఫీసుల్లో పనిచేసే వారని చూస్తే ఎంతో సంతోషం కలిగేది. కాని ఇప్పుడు జరిగిన పరిస్థితుల ను చూస్తే క్రైస్తవ గుమస్తాలు కాని మరెవరయినా ఎగతాళిగా మాట్లాడిన మాటలు యేసుప్రభువు విన్నాడు కదా! వారికి దేవుని దగ్గరనుండి వచ్చే శిక్షను ఎవరు తప్పిస్తారు? మరి ముఖ్యముగా సామ్యేలు ఇప్పుడు దేవుని సేవకుడు. ఈ కార్యము దేవుడే స్వయముగా జరిగిస్తుంటే ఎగతాళి చేసిన క్రైస్తవ పనివారికి వచ్చే శిక్షను ఎవరు తప్పిస్తారు? అప్పటికి ఇప్పటికి సామ్యేలు హృదయంలో కలిగిన గాయం మానలేదు.

**(సశేషం)**

# ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు

**శ్రీమతి రత్నకుమారి హానోకు - ఇబ్రహీం పట్నం, కరీంనగర్ డిస్ట్రిక్ట్**

దేవుని నామానికి వందనాలు! స్తుతులు స్తోత్రాలకు అర్హుడు ఆయన మాత్రమే! కరువులో వారిని సజీవులుగా కాపాడుటకును యెహోవా దృష్టి ఆయనయందు భయభక్తులు గలవారి మీదను, ఆయన కృప కొరకు కనిపెట్టు వారిమీదను నిలుచుచున్నవి. కీర్తన 33:18,19.

పైన చెప్పబడిన వాక్యం నా జీవితంలో ఋజువు చేసినారు. ఎలా అంటే నా జీతం పర్సనల్ లోనే యస్.బి.హెచ్. నందు యూనియన్ బ్యాంక్ నందు ఎనిమిది వేలు కటింగ్ కాగ మిగిలిన జీతం చిన్న చిన్న అప్పులు తీర్చడం కోసం చీటీలు కట్టేను. దశమభాగం అన్నిటిని సర్దినట్లు సరిపోయే నా జీతం నా కనీస అవసరతలు తీరదు.

నేను సర్వశక్తిమంతుడైన నా దేవుని మీద ఆనుకున్నాను. నా సకల విధముల సమస్యల నుండి విడిపించాడు. దాస్యగృహమైన ఇశ్రాయేలీయులకు తన బాహు బలము చేత అద్భుతాలు చేసి పాలు తేనెలు ప్రవహించు దేశమునకు నడిపించిన ఆ ప్రభువే కదా నా యేసుక్రీస్తు. ఆనాడు వారికి తలకు నూనె తక్కువ కాలేదు, వారు వేసుకున్న బట్టలు చినిగిపోలేదు. చెప్పులు తెగిపోలేదు.

నా జీతం ఆయన చేతిలోకి తీసుకున్నారు. ఇప్పుడు ప్రతి అవసరం పిల్లలు తండ్రి మీద ఆధారపడినట్లున్నది నా పరిస్థితి. ఇల్లు కట్టడం, అంటే అదీ చేతిలో డబ్బు లేకుండా, మానవ జ్ఞానానికి మించిన విశ్వాసంతో లోకాన్ని జయించింది మన విశ్వాసమే, అమేన్! నాకొక బలహీనత ఏంటంటే నాకు ఓటమి అంటే ఇష్టం లేదు. నేను ఖచ్చితంగా జయించాలి జయశాలి నా ప్రభువు చెయ్యి పట్టుకున్నాను.

నాకు తెలుసు నేను ఎదుర్కోబోయేది గొప్ప సమస్య కానీ ఏలియా ఒకమాట అంటుండేవాడు - నేను ఎవని సన్నిధిలో నిలబడియున్నానో ఆ యెహోవా జీవముతోడు అని. ఆ మాట సందర్భం నాకు ధైర్యాన్ని ఇచ్చేది.

యెహోవా కనుదృష్టి ఆయన కృపకొరకు కనిపెట్టువారిమీద నిలుచుచున్నది. దరిద్రము అనే సమస్య దగ్గరకు వచ్చే వరకు ఆ సమస్య తొలగి పోయి సమృద్ధి పదములో నడిపించిన ప్రభువుకు స్తోత్రం కలుగును గాక.

ఒకప్పుడు నా చేతిలో ఉన్న డబ్బుతో నేను కొనలేనివి పొందలేనివి నాకు ప్రతిరోజు యేసయ్య పంపుచున్నాడు. నా సమస్యల నిమిత్తం ప్రార్థించాను. ఎదురు చూస్తుండగానే నాకు ఒక శనివారం రోజు కల వచ్చింది.

ఇప్పుడు మేము చర్చిగా ఉపయోగిస్తున్న హాలు గోడ దగ్గర తెల్లని వస్త్రం ధరించి బైబిల్ ఒక చేతిలో ఒక చేతితో కాళం పట్టుకొని గోడలో తాలం పెట్టి తీస్తున్నట్లు ఒక వ్యక్తి నాకు కనిపించాడు. ఆ గోడలో సర్వసమృద్ధి కనిపించింది. హల్లేలూయా! ఆ రోజునుండి పెద్దవాళ్ళ సంఘం ఆదివారము నుండి మొదలైనది. డబ్బులు ఇచ్చినా చిక్కటి పాలు నాకు దొరికేవి కావు కానీ అప్పటి నుండి మా సంఘానికి గుల్లపాటి గంగారెడ్డి సుమ వాళ్ళు రోజు చిక్కటిపాలు నీళ్ళు కలపకుండా డబ్బు తీసుకోకుండా తీసుకొచ్చి ఇచ్చివెళ్తారు.

ఈ కరువు కాలంలో కూరగాయలు ఎంతో ధర. అలాంటిది మా ఇంటికి ఎవరో ఒకరు అనేక రకాల కూరగాయలు సమృద్ధిగా తెచ్చేవారు. గంపల కొద్దీ మిరపకాయలు తెచ్చేవారు. పచ్చి వేరుశనగ కాయలు, పసుపు ఇలా వారికి ఏది దొరికితే అని ప్రభువు సెలవుచే మాకు తెచ్చేవారు. ఒక అమ్మాయి రిబ్కా (రాధిక) మన సంఘానికి వస్తుంది. ఆ అమ్మాయి ఉద్యోగం కోసం ప్రార్థించగా దేవుడు ఆ అమ్మాయికి వెలుగు ఆఫీసులో అకౌంటెంట్‌గా ఉద్యోగం వచ్చింది. జీతం 2000/-. పోయిన నెల తన మొదటి నెల జీతంలో పులిపీర్ చేయించింది.

ఒక వ్యక్తి పేరు లక్ష్మా రెడ్డి క్రొత్తగా రక్షించబడ్డాడు. మన సంఘంలో ఆ వ్యక్తి చాలా త్రాగుబోతుగా ఉండేవాడు. త్రాగుడు మానేసినందుకు ఆయన పనిచేస్తున్న యజమానుడు కోపగించి నువ్వు క్రైస్తవ మతంలోకి ఎందుకు పోయావు? ఆదివారం కూడా పనికి రావాలని బాధపెట్టుచున్నందున నేను స్వంతంగా ట్రాక్టర్‌ను కొనుక్కుంటాను అని ఆయన దగ్గర పని మానేశాడు.

ట్రాక్టర్ కొరకు ప్రయత్నించగా లోన్‌లో ట్రాక్టర్ వస్తే ఒక్కరోజు నేను పనిచేసిన డబ్బులు కానుకగా ఇస్తా అని ప్రార్థన చేసుకున్నాడు. ఆయనకు ట్రాక్టర్ వచ్చింది.

యెషయా 49:23 - రాజులు నిన్ను పోషించు తండ్రిగాను, రాణులను పాలిచ్చు దాదులుగాను ఉండెదరు. నా సమస్యలలో నన్ను విడువని నా యేసయ్యకు వందనాలు!



(సమాప్తం)

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు



తండ్రిని గూర్చి... ప్రకాశరెడ్డిగారు

మా అన్న శ్రీ వై.యస్.సి. కొండారెడ్డి గారిని జ్ఞాపకం చేసుకోవడం మనకు ఆశీర్వాదం.

చిన్నకొండారెడ్డి గారు మా అన్నదమ్ములలో రెండవ వాడు. వ్యవసాయమే మా కుటుంబానికి ముఖ్యవృత్తి.

మా తండ్రిగారు రహదారులు, భవనాల కాంట్రాక్టరు పనులు చేస్తుండేవాడు. మా పెద్దన్న వై.యస్. పెద్దకొండారెడ్డి గారు ఉన్నత పాఠశాల విద్య ముగించి మా తండ్రిగారితో కలిసి మైసూరు రాష్ట్రానికి వెళ్ళి కాంట్రాక్ట్ పనుల్లో అక్కడే స్థిరపడి కుటుంబానికి ఏ సహాయం చేయలేక పోయారు.

మా తండ్రిగారు మైసూర్ రాష్ట్రంలో కాంట్రాక్టు పనులు చేస్తూ ఉబ్బసం వ్యాధికి గురై అక్కడ పనులు ముగించుకొని కడప, అనంతపురం జిల్లాలలో కాంట్రాక్ట్ పనులు చేస్తూ, వారానికి ఒక్కరోజు మాత్రం బలపనూరు గ్రామానికి వచ్చి కుటుంబ, వ్యవసాయపు పనుల పరిశీలించే వారు.

మా అన్న చిన్న కొండారెడ్డి గారు మా అమ్మగారి బంధువైన యు.రాజుపాళెం గ్రామస్థులైన రాజమ్మ గారిని వివాహం చేసుకున్నారు. వారికి ఆరుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు జన్మించారు. 1948 సంవత్సరంలో కుటుంబమంతా బలపనూరు వదిలి పులివెందులకు వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకున్నారు.

1950లో ఆస్థిపంపకాలు జరిగాయి. మా అన్న చిన్నకొండారెడ్డిగారు నా చదువుకోసం భారం వహించారు. వారికి నేనెంతైనా ఋణస్తుడను. మా అన్నయ్య చిన్న కొండారెడ్డిగారు మంచి ప్రార్ధనాపరులు. కుటుంబ సభ్యులందరినీ ప్రార్ధనా పరులుగా తీర్చదిద్దారు. సువార్త సేవను, సేవకులను ఎక్కువగా ప్రోత్సహించేవారు. పులివెందులలో నివాసముంటూ బలపనూరు వచ్చి సంఘూరాధనలు క్రమంగా జరిగేలా చూస్తూ, సంఘాభివృద్ధికి సహాయం చేసేవారు. ప్రార్ధనా మందిర నిర్మాణములకు

**గొప్ప దాత :-**

(వై.యస్. ప్రభుదాస్, పెద్దతమ్ముడు, నంద్యాల, ఆర్.యస్ గారి మాటలలో)

మా తండ్రి వై.యస్.వెంకటరెడ్డి గారి రెండవ కుమారుడు వై.యస్.చిన్నకొండారెడ్డి. తన యవ్వన కాలములో తన ప్రభువును స్వంత రక్షకునిగా ఎరిగి, అందరి వలె కుటుంబములో బాధ్యత కలిగి తండ్రికి పనులలో సహకారమిచ్చాడు. అయితే వయస్సులో పెద్దవాడైన తరువాత కొంత అస్వస్థతను బట్టి తన అల్లుడు, కుమార్తె వారి గృహమునందు ఉంటూ చికిత్స పొందుతున్న సమయమున నేను వారి కొరకు ప్రార్ధించాను. ప్రభువు కీర్తనలపట్ల ఆసక్తి కల్గి, ఆయన సేవయందలి భారము కలిగి పులివెందులలో సువార్త కొరకై వ్యాన్ కొనబోవుచుండగా అందులో ఆయన చూపిన దాతృత్వం ఎంతో గొప్పది. ప్రభువు కార్యములపట్ల అపారమైన ఆసక్తి కలిగి ఉండేవారు. తన జీవితంలో దేవుని కార్యములకు, ప్రార్ధనకు, వాక్యము నకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు.

ఆయన కుమారులలో కొందరు ప్రభువును అంగీకరించి ప్రభువు కొరకు సాక్ష్యులుగా ఎదుగుతున్నారు. వారి కుమారులు వై.యస్.ప్రకాశ్‌రెడ్డి తన కుటుంబముతో కూడా ప్రభువును అంగీకరించి సాక్షిగా నిలువగల్గినాడు. దానిని బట్టి మరి కొందరు తన చెల్లెండ్రు తమ్ముళ్ళు కూడా ప్రభువు నందు ఆసక్తి కలిగి జీవించగల్గుతున్నారు. ఇదీలాగు జరుగుచుండగా మా అన్నయగు చిన్న కొండారెడ్డి గారు ప్రభువునందు నిద్రించి మహిమలో చేర్చబడినారు. మా వదినమ్మ గారు శ్రీమతి రాజమ్మ బహువృద్ధురాలై పులివెందు లలో నివసించుచున్నది.

**బాధ్యత గల అన్న :-**

(డా॥ యస్. పురుషోత్తమరెడ్డి, మూడవ తమ్ముడు, మాజీ ఎమ్మెల్యే, పులివెందుల గారి మాటలలో)

ఎక్కువగా సాయపడేవారు.

పులివెందులలో సి.యస్.ఐ. ప్రార్ధనా మందిరాన్ని కట్టడానికి రెవ.జోసఫ్ గురువులు ప్రయత్నించి, ఆ తరువాత నిర్మాణం నిలిచిపోయింది. తిరిగి నిర్మాణం చేపట్టారు. అదే సమయంలో బేతేలు ప్రార్ధనా మందిరానికి ఓ వ్యాను కొనడానికి ఆర్థికంగా ఎంతో సహాయం చేశారు.

**సమాజసేవ**

పేదలపట్ల సానుభూతితో తనవంతు సాయపడే వారు. ఓ సందర్భములో ఓ మారుమూల గ్రామంలో జ్వరాల తో బాధపడుతున్నప్పుడు ఆ గ్రామాన్ని దర్శించి, వైద్య సహాయం అందించారు. పులివెందుల గ్రామ పంచాయితీకి ప్రెసిడెంట్‌గా ఉంటూ సిబ్బందినంతా పనిచేసేలా చర్యలు తీసుకున్నారు.

శ్రీ వై.యస్. చిన్నకొండారెడ్డిగారు అప్పుడప్పుడు కడుపు నొప్పితో బాధపడేవారు. మందులు వాడినా వృద్ధాప్యం కారణాల వలన క్యాన్సర్ జబ్బుతో బాధపడినా మంచి విశ్వాసం, నిరీక్షణ కలిగి 14-11-1993న ప్రభువు పిలుపు నందుకొని నిత్య విశ్రాంతిలో ప్రవేశించారు. వీరి జీవితం ఎంతైనా ఆదర్శప్రాయం!

**నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకర మగును :-** (యస్.కమలమ్మ, ఐదవ చెల్లెలు, పులివెందుల గారి మాటలలో)

ప్రభువు నందు మృతినొందువారు ధన్యులు అని దేవుని వాక్యము సెలవిచ్చిన రీతిగా ప్రభువు నందు నిద్రించిన మా చిన్న అన్న శ్రీ వై.యస్.చిన్నకొండారెడ్డి గారి గురించి కొన్నిమాటలు పంచుకొనే భాగ్యాన్ని ఇచ్చిన దేవునికి వందనములు తెలియజేస్తున్నాను.

మా అమ్మ నాన్నలకు ఐదుగురు మగపిల్లలు, ఐదుగురు ఆడపిల్లలము. నేను మా కుటుంబములో చివరి సంతానము. నాకు ఐదుగురు అన్నలు, నలుగురు అక్కలు. పెద్ద అన్న అయిన పెద్ద కొండారెడ్డి గారు కాంట్రాక్టు పనుల లోను ఇంకా ఇతర వ్యాపకాలతో మాకు దూరంగా ఉండేవారు. అందుచేత మా రెండవ అన్న అయిన చిన్న కొండారెడ్డి గారు కుటుంబ బాధ్యతలు చేపట్టి అన్ని పనులు చూచుకొనేవారు. మా అన్న అయిన చిన్న కొండారెడ్డి గారిని చిన్నన్న అని పిలిచేవారము. చిన్నన్న అని పిలిచే వారమే గాని కుటుంబ బాధ్యతలు అన్నీ తానే పెద్దగా ఉండి చూచుకొనేవారు.

నేను జన్మించేలోపె మా పెద్దవదిన మరియమ్మ గారికి (పెద్దకొండారెడ్డి గారికి) ముగ్గురు పిల్లలు, చిన్న వదిన రాజమ్మగారికి (చిన్నకొండారెడ్డి గారికి) ఇద్దరు పిల్లలు ఉండినారు. మాది పెద్ద కుటుంబము, ఉమ్మడి కుటుంబము. పిల్లలమైన మా అందరికి మా అమ్మ ఒక కంచములో అన్నము కలిపి ముద్దలు చేసి వరుసగా మా చేతికి అందిస్తే ఆత్రంగా పోటీపడి ఆరగించేవాళ్ళము. ఆ విషయాన్ని నేను తలంచుకుంటున్నప్పుడు కీర్తనల గ్రంథములో 128:3,4 వచనములలో దావీదు భక్తుడు సెలవిచ్చినట్లు – నీ భోజనపు బల్లచుట్టూ నీ పిల్లలు ఒలీవ మొక్కలవలె నుందురు. యెహోవా యందు భయభక్తులు గలవాడు ఈలాగు ఆశీర్వదించబడును అను వాక్యము గుర్తుకొస్తుంది.

మా చిన్నన్న ఎక్కువగా పనులు చేసి అలసిపోయి ఇంటికి వచ్చేసరికి మా అన్నలు, మా అక్కలు, మా అన్నల పిల్లలు ఆయనకు ఎదురుగా వెళ్ళటానికి భయపడేవారు. నేను మాత్రం భయపడకుండా ఎదురుపడేదాన్ని. నా మనస్తత్వం చిన్నప్పటి నుండీ "తప్పు చెయ్యకుండా ఉంటే ఎవరికీ భయపడాల్సిన పనిలేదు" అని. మా నాన్నగారు పిల్లలందరికీ ఇంట్లో బట్టలు కొనాలంటే మా కొండారెడ్డి అన్నకు అప్పగించేవారు. కొండారెడ్డి అన్న అన్ని విషయముల లో నాన్నకు చేదోడు వాదోడుగా ఉండేవాడు. మాది ఉమ్మడి కుటుంబము కాబట్టి అందరికి ఒకే ధరలో ఒకే రకమైన వస్త్రాలు తాన్లు తాన్లు కొనేవారు. టైలరును ఇంటికి పిలిపించి ఎవరి కొలతలు ప్రకారము వారికి కుట్టించేవారు. తన, మన భేదము లేకుండా ఈ పని మా అన్న చక్కగా జరిగించే వాడు. ఇంటిలో అన్ని కుటుంబాలకు తగు ప్రాముఖ్యతను ఇచ్చి అందరిని సమంగా చూడడానికి శ్రమించినారు.

**(సశేషం)**

# శారా అబ్రాహాము

6

శ్రీమతి శారా అబ్రాహాము, కాకినాడ

ప్రభువులో మరొక విశేషం ఉంది. ఏమంటే ఆయన చేసిన మేలు మరచినా, కృతజ్ఞత మరిచినా, నిర్లక్ష్యం చేసినా వారికి ఆ సంతోషం దూరం అయిపోయి దుఃఖమే మిగుల్తుంది. ఇది మా కుటుంబాలలో అనుభవం అయింది.

2003లో ఉదయ్ గొంతునొప్పి వలన తినుటకు మ్రింగటానికి బాధపడినపుడు ప్రార్థన నూనెతో స్వస్థత కల్గి టాన్సిల్స్ లేవు అన్నాడు డాక్టరు. కేవలం ప్రార్థన నూనె – ప్రార్థన వస్త్రంతో మా బావ గారబ్బాయికి హై ఫీవరు వస్తే తోడికోడలు (నా కంటే పదేళ్ళు ముందే విశ్వాసి) తావీదు కట్టించాలంది. వద్దని, ప్రార్థనా నూనె, వస్త్రం ద్వారా స్వస్థత కల్గి ఆ రాత్రి ఆకలి కల్గి భోజనం చేసాడు. దేవునికి వందనాలు.

మావారికి అరచేతిలో పెద్ద పుండు కల్గింది. ఒకసారి ఆపరేషను జరగాలని చాలామంది చెప్పారు. అయినా మా వారికి ప్రార్థనా నూనెతో చెయ్యి బాగయింది.

తుని సంబంధంవారు మా అబ్బాయిని వద్దన్నారు . నాకు బాధ కల్గి నూతన విజ్ఞాపన దుఃఖంతో చేసాను. తునిలోనే పెళ్ళికూతుర్ని సెట్‌చేసి దీవించమని, తునిలోనే కుదిరించి సంబంధం మా వారికి యాదవులలోనే కావాలనీ, నాకైతే చదువుకున్న కోడలు కావాలని, మా అబ్బాయి తెల్లటి భార్య కావాలని, యేసయ్యను కొలిచేందుకు ఇష్టపడే ఫ్యామిలీ కావాలని నేను, ఇలా మా అందరికీ అనుకూలం అయి గవర్నమెంటు ఎంప్లాయ్ కూతుర్ని మా ఐదు కోరికలు కలిగిన సంబంధం యేసయ్య కుదిర్చారు. దేవునికి వందనాలు.

మావారు డ్యూటీలో ఉండగా బస్‌డోర్‌లో నాలుగు వ్రేళ్ళూ ప్రెస్సయ్యి బుడగల్లాగా ఉబ్బిపోయాయి. ఆపరేషన్ పడ్తుందన్నారు. దేవుని దయవల్ల ఆపరేషను లేకుండా వ్రేళ్ళు పదిరోజులలో బాగయినాయి. 2003లో నాకు నాలుక క్రింద (లోపలగా) చిన్న చీము పొక్కులు వచ్చి చాలా బాధవలన ఏడ్పు వచ్చింది. ప్రార్థనా నూనెతో వాటి బాధ మర్చి పోయాను. దేవునికి వందనాలు! ఏడు సిలువ గుర్తులు నూనెతో వేశాను. నాలుగు నెలల కుక్క పిల్లకి వాంతు లయ్యాయి. ప్రార్థనా నూనె పాలతో త్రాగించారు. తగ్గిపోయి బాగుంది.

అన్యురాలిగా నేను నా ఫ్యామిలీ జీవిస్తున్నప్పుడు నేను జనవరి మొదటితేదీని ఎంత సంతోషంగా గడిపితే అంత సంతోషంగా పన్నెండు నెలలు జరుగుతాయి అనే మూఢనమ్మికతో ఉండేదాన్ని. అలాగే ఉగాదికి కూడా అదే సెంటిమెంటుతో ఆ రోజు ఎవరికీ ఏమీ ఇవ్వకుండా, పిల్లల్ని కూడా ఏడ్వకూడదని, కొట్టకుండా సహించేదాన్ని.

క్యాలెండరు రాగానే ప్రతినెల ఏ ఏ తేదీలలో శని త్రయోదశి వచ్చిందీ గుర్తు పెట్టివుంచి, ఆ శని త్రయోదశి నదీ స్నానానికి వెళ్ళి నవగ్రహాలకి పూజలు, నువ్వులు దానం ఇచ్చి, మంచి దక్షిణ (డబ్బులు) ఇచ్చేసి దణ్ణం పెట్టేదాన్ని. మా కష్టాలు, ఇబ్బందులు, తెగుళ్ళు, చికాకులు, అన్నీ ఆ దానంతోనే పోయానని తలంచేదాన్ని. మళ్ళీ ఏ మూడు నాలుగు నెలలకో శని త్రయోదశి వస్తే షరా మామూలే! అలాంటి పిచ్చి భ్రమలతో ఉండేదాన్ని. నా కెంతో వెర్రి నవ్వు వస్తుంది తలుచుకొంటే.

మా ఇంటి ఎంట్రన్స్‌కి నిమ్మకాయలు, ఎండుమిర్చి కట్టడం, రాక్షసి బొమ్మ పెద్దది గుమ్మానికి తగిలించడం తు.చ. తప్పేదాన్నికాదు.

ఆ రోజుల్లో ఏకాదశి ఉపవాసం ద్వాదశి పంతుళ్ళ కి స్వయంపాకం (అంటే బియ్యం, పప్పు, చింతపండు, కాయగూరలు, ఉల్లి, ఎండుమిర్చి ప్లేటులో వేసి ఇవ్వడం) ఇచ్చేదాన్ని.

మావారి తమ్ముడు మా గోడకి చేర్చి మమ్మల్ని అడుగకుండా బాత్‌రూం కట్టాడు. మా వారు గొడవ మనిషి కాదు. నెమ్మది కనుక డాబాపైకి వెళ్ళటానికి (కూటానికి వచ్చే జనంకి) వీలుగలేదు. కొన్ని సంవత్సరాల తర్వాత మా గోడకెందుకు చేర్చి కట్టారు? పడగొట్టేయాలి అని నా కుమారుడు అడిగాక – అడిగి గొడవ చేస్త పదివేలు అక్కడ



(సశేషం)

పెట్టండి. బాత్‌రూం వేయము. ఏంచేసుకుంటారో చేసుకోండి అన్నాడు మా మరిది(మా తరపు అందరూ అన్యులే!) ఎవరూ లేక యేసయ్య మా దిక్కు అని కన్నీటితో ప్రార్థించి పాస్టర్లని ప్రార్థనచేయమని వేడుకున్నాము. పలువురి ప్రార్థన వృధా కాదు, కాలేదు. దేవుని అద్భుత కార్యం! ఏమైందో తెలుసా? ఎవడో చెప్పాడట వంటగదికి ఎదురుగా లెట్రిన్ కట్టకూడదు అని. అంతే! వెంటనే రెండు రోజుల్లో వాళ్ళే బాత్‌రూం పడగొట్టేశారు. హల్లేలూయా!

నాకు ఇది జరిగి ఎనిమిది సంవత్సరాలు అయింది. మా ఉమ్మడి ఇంట్లో మా వాటా ఖాళీ చేసి అద్దెకి వెళ్ళినాము. మా వాటాకి టు లెట్ (అద్దెకు ఇవ్వబడును)బోర్డు (ప్రార్థన చేసి) తగిలించాను. ప్రార్థన చేసాము. ఎనిమిది నెలలు ఖాళీగా మా పోర్షన్‌లోకి ఎవరూ రాలేదు. ఇంకో మరిది మా పై అధికారం చెలాయిస్తుండేవాడు. ఎవరినీ అద్దెకు రానీయలేదు. అది తెల్సి న్యాయమా తండ్రీ అని కన్నీటితో ఆర్థిక సమస్యల గురించి విన్నవించుతూ చిన్న కూటం పెట్టాను. అంతే (మా దురుసు మరిది అంటే అందరికీ భయం) దేవుని మహా కృపను బట్టి మా మరిదే భయపడేలాంటి ఒక బాడీ బిల్డర్‌ని మా గృహంలోకి రప్పించాడు. దేవునికి స్తోత్రములు! ఇలాంటి ఆశ్చర్యకార్యాలు మా కుటుంబములో యేసయ్య నెరవేర్చారు.

చూడండీ! ఆవు పాలిచ్చే జంతువే కదా! మరి నేను నా కుటుంబం దాని విషయంలో ఏం చేసే వారమో? చెప్పాలనిపిస్తోంది. దాని తోక దగ్గర ముట్టుకొని కళ్ళకి అద్దుకొనేదాన్ని. దాని ఎదురుగా అయితే పొడుస్తుంది కదా? మా దూరపుబంధువు ఎవడో ఇంటిపేరు గల వారు ఛస్తే ఎక్కడో చచ్చినవారికోసం మైలపాటించి మేం చచ్చేవారము. క్రింద పడుకోవడము, ఆ పదమూడు లేక పదిహేను దినాలు వారి దినాలు అయ్యేంత వరకూ మాంసాహారం తినకుండా ఇంట్లో పూజలు మానేసి, ఆ దినం రోజున మా అత్తగారు ఆవు మూత్రం ఒక చెంబులో వేయించుకొని వచ్చి మా తోడికోడళ్ళకి ఆస్థి పంచినట్లుగా ఇచ్చేవారు. తమలపాకు తెచ్చి దాన్ని తిరగేసి ఆ మూత్రంలో ముంచి ఆ చినుకులు ఇల్లంతా గదుల్లోనూ బీరువాల్లోను ప్రతిదానిపై చిలకరించే దాన్ని. అంతే మైలు దోషం పోయినట్టే!

మరి ఇపుడు ఆవు మా గుమ్మం దగ్గరకి వస్తే అది ఒక జంతవు కనుక కర్రతో బెదిరించి ప్రక్కకి తోలేస్తున్నాను.

అమావాస్య వెళ్ళాక విదియ రోజున (నెలపొడుపు అని అందరూ అంటారు కదా) ఆరోజునే శ్రద్ధగా సాయంత్రం అన్ని రకాల్లో చూడటం, ఆ సన్నని గీతలా ఉండే చంద్రవంక కి దణ్ణం పెట్టి కళ్ళు మూసుకొని నడిచి (గ్రుడ్డిదానిలా తడుముకుంటూ) వెంకన్న బాబు ఫోటోకి దణ్ణం పెట్టి సూత్రాలు తీసి కళ్ళకద్దుకొని మా భర్త లేక కుమార్తె ముఖము చూచుట లేదా నా ముఖమే అద్దంలో చూసుకోవడం. ఇదండీ నా అపోహల చిట్టా. యేసుని ఎరుగని జీవితంలో!

ఉగాదికి ముందు రోజున, భోగినాల్గవ రోజున అంటే ముక్కనుమ రోజున (ఒక కోడిని రెండు రోజులు) ఇంట్లో ఉంచి, పండుగనాడు నైవేద్యం పెట్టి ఆ కోడినే పట్టుకొని దణ్ణం పెట్టి కోయించేయటము. ఏదైనా ఆపదలు ఆవసరాల నిమిత్తము మరోసారి కోడిని నైవేద్యం పెట్టే వారము. అందరం భుజించేవారము.

2001లో నా కాలిలో గాజుపెంకు దిగబడి వాచిపోయి విపరీతమైన బాధతో నడువలేకపోయాను. కేవలం ప్రేయర్ ఆయిల్ ద్వారా స్వస్థత కల్గింది. డాక్టరుని సంప్రదించలేదు. హల్లేలూయా!

కొందరుంటారు - అప్పుడప్పుడు ఎంతోనిష్ట నియమాలతో పూజలు ఆచారాలు చేసిన మీరు ఎలాగ మారి ఇలా ఉండగలుగుతున్నారు. మీరేనా? అనిపిస్తుంది. పైగా అలంకరణ (బొట్టు, గాజులు, పువ్వులు, కాటుక, ఇవన్నీ తీసేశాను కదండీ అదే అలంకరణ. చెవులకు, మెడలోనివి, కాళ్ళ పట్టీలు, చేతి ఉంగరాలు, ఇవన్నీ) విడిచిపెట్టటం ఎవరికీ నమ్మికలేదు. నామీద దౌటే! కొంతమందికి, విశ్వాసులకు కూడా! దోభీకి బట్టలు (23 సంవత్సరాల క్రితం) శుక్ర, మంగళవారాల్లోను, సోమవారం సాయం కాలము రావద్దనే దానిని.

**(సశేషం)**

# గొల్లపల్లి నతానియేలు



ఈ భక్తుడు మోకాళ్ళ మీద ప్రభువును గంటల కొలది ధ్యానించి, ఆ ప్రార్ధనలకు కలుగుబోవు జవాబులను వెంటనే దృఢపర్చగలశక్తిని ఆయనకు సైన్యములకధిపతి యైన దేవుడిచ్చాడు. దీనికి ఉదాహరణగా కొన్ని సంఘటనలు జరిగినవి. ఒకప్పుడాయన ఒక రోగిని దర్శించడానికి కాకినాడ జనరల్ ఆస్పత్రికి వెళ్ళారు. ఆయన ప్రార్ధించి లేచిన తరువాత ఆమె త్వరలో మరణమౌనని ప్రభువు బయలుపర్చుచున్నాడని పలికారు. అట్లే ఆమె ఆ దినాన్నే చనిపోయారు. ఇంకొక పర్యాయం ఒక బాలుడు రోగిగా ఉన్నప్పుడు ప్రార్ధించుటకై నతానియేలు గారిని పిలువగా 10 మైళ్ళ దూరం నడిచి అచటికి చేరారు. ఆయన ప్రార్ధన ముగిసిన తరువాత రేపటి దినమిన్ని గంటలకు జ్వరమా బాలుని నిశ్చయముగా విడుచునని ప్రభువు చెప్పుచున్నా డన్నారు. ఆ మాటలు అక్షరాలా నెరవేరినందుకు తల్లిదండ్రులు దేవుని స్తుతించిరి. మరియు తన గృహంలో జరిగిన వివాహములయందు కుమార్తెలనిచ్చుట యందు గాని, ఇతర కన్యకలను తన కుమారులకు తీసుకొనుట యందుగానీ ప్రభువు జవాబు పొందే వరకు ఏ మాత్రం సమ్మతించేవారు కారు. నతానియేలు గారు విశ్వాసుల జాబితాలో నొకడుగా ఎంచబడుటకెంతో అర్హుడని రెవ.యం. జగన్నాయకులు గారుగారు పలికారు. అన్యులు సహా ఈయనను పిలిపించి ప్రార్ధనలు చేయించుకొనేవారు. దైవ భక్తుడని కేవలం నమ్మి చాలా గౌరవించేవారు. నిత్యం ప్రార్ధన యందుండుటవల్ల దైవజనుడని అందరు నమ్మారు.

ఆయన ప్రియ తండ్రిగారు బ్రహ్మజి (మేషకు) తనకు మరణం సమీపించిందని ముందుగా ఎరిగి ఫలానా దినాన్ని క్రీస్తు చెంత కేగెదను అందుచే తక్షణం శుభద్రపురం లో నా జ్యేష్టపుత్రుని గృహానికి చేర్చవలసిందని కోరిరి. తన మరణం తరువాత తన మృత కళేబరాన్ని మనమలు మోయవలసిందిగా కోరిక తెలిపి తాను చెప్పిన రీతిగా నతానియేలు గారి కండ్ల యెదుట చనిపోయారు. చాలా దుఃఖించారు. కోడలు సుందరమ్మ తన చిన్న బిడ్డలు సమూయేలు, సలోమిలను విడిచి ప్రభువు నందు నిద్రించి నందున తీరని దుఃఖం కలిగించింది. నతానియేలు గారు, ఆయన సతీమణి ఎలీజబెత్తమ్మగారు తల్లి లేని ఈ బిడ్డలను మిక్కిలి ప్రేమించేవారు. కుటుంబ ప్రార్ధనలో ఇద్దరూ నతానియేలు గారు రచించిన “అయ్యా, నా యేసిదేమి” అనే 67 చరణాల పాట కంఠతగా పాడేవారు. సమూయేలు పసిబిడ్డగా ఉన్నప్పుడు , చేతుల్లో పెట్టుకొని ప్రధాన యాజకుని ప్రార్ధన వంటిది చేసారు. ఆయన ప్రార్ధనలే భవిష్యత్తులో వారిని ప్రార్ధనా పరులుగా విశ్వాసవీరులుగా తీర్చిదిద్దాయి.

ఎలీజబెత్తమ్మగారు చాటుగా బెల్లం ముక్కలు సలోమమ్మకిచ్చే వారు. అన్న సమూయేలుకు చెప్పవద్దంటే “అన్నయ్యా, అయ్యమ్మ బెల్లం పెట్టింది” అంటే ఇద్దరూ కీచులాడుకొనేవారు. కష్టనష్టాలన్నింటిలో చిట్టచివరి వరకు తనతో సహించి భార్య ఎలీజబెత్తమ్మ మరణం ఎంతో దుఃఖము కలిగించింది.

భక్తునికి కష్టాలు మెండనే బైబిలు వాక్యం నిజం. ఆయన 1885 సంవత్సరం మే నెల 15వ తేదీన రాత్రి రెండవ రాకడ వచ్చినట్లు దానిలో ఒక భయంకరమైన అగ్ని గుండము కాలుతున్నట్లు, భటులు తనను తన కుటుంబాన్ని పట్టి నరకంలో వేయుటకు తరుముచున్నట్లు తన గృహం పైకి శాపం వచ్చినట్లుగా కలగనిరి. దైవ దర్శనమా లేక పీడకలయా అని తదేక ధ్యాన మందుండుటచే మతి భ్రమించింది. మతిపోయిన స్థితిలో ఆయన చేసిన వికార చేష్టలు, ఆయనకు కలిగిన శ్రమలు, తద్వారా బిడ్డల కుటుంబాలు పడిన శ్రమలు అతీతము. ఆయన ఇట్టి స్థితిలో నున్నాడని తాను సువార్త ప్రకటించిన అమలాపురం, నరసా పురం, రామచంద్రపురం, రాజమండ్రి తాలూకాలోని క్రైస్తవ బృందం, మిషనరీ వారితో కలిసి ఆయన కొరకు ఎడతెగక ప్రార్ధించారు. అడుగుడి మీ కియ్యబడునని అద్వితీయుడు, అప్రమేయుడు, నిరుపమాన దయాకరుడైన యెహోవా సెలవీయగా అట్టి వాక్కు అసత్యమవుతాయా? వారి ప్రార్ధనలే పిచ్చి చేష్టల నుండి భక్తుని విడిపించాయి. తిరిగి ఆయన పరిపూర్ణ ఆరోగ్యం పొంది మరల తన కర్తవ్యానికి

పూనుకున్నారు.

ఈయన దైవము అనుగ్రహించే మేధా సంపత్తి విద్యానైపుణ్యత, కవిచాతుర్యత కలిగిన వాడగుట మాత్రం కాక యోబు అనే పూర్వభక్తుని వలె ఇహలోక సంపద కూడా పొందారు. కొంతకాలం వరకు భూస్వామిగా ఐశ్వర్య వంతునిగా ఉన్నారు. గాని చిట్టచివరకు అంతా యోబువలె పోగొట్టుకున్నారు. ఎన్ని శ్రమలు కలిగినా కొంచెం కూడా విసుకలేదు. పశ్వాదులు పాడైనా విలపించలేదు. ప్రియ బిడ్డలు మరణించినా సణగలేదు. ధనధాన్యాలు కాలిపోయినా ధైర్యం తగ్గలేదు. ప్రజల నిందలకు జంకలేదు. అప్పుడు కూడ "దేవుడు నన్ను దౌర్భాగ్యస్థితి నుండి ఔన్నత్యావనికి లేవనెత్తారు. తిరిగి ఆయన చిత్తం చొప్పున పేదస్థితిని అనుగ్రహించాడు" అని మాత్రం చెప్పేవారు. సంపన్న స్థితిలో నున్నప్పుడు మిగుల ఉదార స్వభావంతో దానధర్మాలు చేశారన్న సంగతి అనేకులు వేనోళ్ళ చెప్పుకొనేవారు.

ఆయనకు వృద్ధాప్యం హెచ్చిన కొలది వెక్కిళ్ళ జబ్బు వస్తూపోతూ ఉండేది. అనేకసార్లు మరణానికి సమీపించి బ్రతికించబడ్డారు. తాను చనిపోకముందే మనుమడు సమూయేలు స్కూలు ఫైనల్ ఉత్తీర్ణుడు అయినట్టు వినాలని ఆశించారు గాని అలాకాలేదు. ఇంకా నాలుగు దినాలకు చనిపోవుననగా తన సంరక్షకురాలైన మరియమ్మ తో ఈసారి చనిపోవుదునని, దేవుని పిలుపు వినబడు తున్నదని, పోవుటకు సిద్ధపడితినని చెప్పారు. అంతేగాక, గ్రామ శూద్రులకు "మాయలోని మాయ సర్వం మాయ లోకమా యేరా", "స్తోత్రము సేయరే సోదరులారా" అను కీర్తనలను పాడి వివరించి తన మరణం గురించి ముందుగా చెప్పారు. అంతేగాక చివరి వరకు దేవుని సేవచేశారు. ఇంక మూడు దినాలకు మరణించవలసియుండగా నాలుగు మైళ్ళ దూరంలో నున్న అంగర గ్రామంలో బోధ పనిచేసే పల్లి ఫిలిప్పు మరియమ్మల కుమారుడు చనిపోయినాడని విని వారి నోదార్చిదానికి వెళ్ళారు. వారిని ప్రభువు నందు వాక్యంతో చాలా ఓదార్చి ఒక మైలు దూరం వచ్చే సరికి బలహీనమయ్యారు. కుమార్తె మరియమ్మ వెచ్చని గంజి పట్టుకొని తండ్రిని ఎదుర్కొనడానికి రెండు మైళ్ళు వెళ్ళింది. తరువాత మెల్లగా ఇద్దరూ ఇల్లు చేరిన తరువాత ఆయన మంచానపడ్డారు. తిరిగి లేవలేదు. దావీదన్నయ్యను త్వరగా రమ్మని వ్రాయుమని కుమార్తెతో చెప్పారు. ప్రభువు నీకు తోడైయుండుననని కుమార్తెతో చెప్పి ఈ భక్తుడు 1914 సంవత్సరం ఏప్రిల్ 3వ తేదిన శుక్రవారం రాత్రి ఎనిమిది గంటలకు ప్రభువు నందు నిద్రించారు. అంత్య క్రియలు జరిపించడానికి వెళ్ళిన మోర్త ప్రకాశం గారు ముఖముపై కప్పబడిన వస్త్రాన్ని తీసి చూడగా పరిశుద్ధాత్ముని వెలుగు ఆయన ముఖాన్ని ఆవరించినట్లు ఉండింది. ఆయనను చూచిన ప్రియులందరికినీ అట్లే తోచింది. పూర్ణ సంతోష సమాధానాల్తో నిద్రించినట్లు చిరునవ్వు ముఖంపై ఉండింది. ఆ భక్తుడు బ్రతికినంత కాలం అక్కడి వారికి సాక్ష్యం చెప్పుటకై తనను సాక్ష్యస్థంభంగా ఉండటానికి తానుకోరిన ప్రకారం దేవుడు నిల్పాడు. శూద్రులు సమాధి ఖర్చులు కృతజ్ఞత గల మనస్సుతో ఇచ్చారు.

ప్రభువు నందు మృతిబొందు మృతులు ధన్యులు. ఆమేన్!

ఈ శుభద్రాపుర కుటుంబ సంఘంలోనున్న కొందరు చనిపోయారు. కొందరు దేశాంతవాసులయ్యారు, కొందరు ఇతర గ్రామాలలో తమ తమ పనులు చేసుకొంటూ ఉన్నారు. నతానియేలు గారు మరణమైన తరువాత మిగిలిన కొద్దిమంది సి.బి.యం. సంఘారాధనలో ఆయా తావులలో కలుసుకొంటూ ఉండేవారు.

పరమబోధకుడగు ప్రభుక్రీస్తుని వలె ఇతరులకు తార్కాణంగా ఈయన సువార్త చాటించునారు అనుటకు సందేహం లేదు. "అత్యుచ్ఛయ పతన హేతుః" (పెరుగుట విరుగుట కొరకే అని అర్ధము) అను న్యాయంను సదా గర్విష్టులకు నేర్పుతూ తన్ను తాను సదా తగ్గించుకొనేవారు. ఇతరులను యేసు యొద్దకు తెచ్చుటలో బహు పట్టుదల గలవారు. ఎంత దూరమైన కాలినడకను ప్రయాణం చేసేవారు. మానసిక పరిశుద్ధత ఆయనకెంత ప్రాముఖ్యమో శరీర శుభ్రత కూడా అంత ప్రాముఖ్యం. ఎల్లప్పుడు తెల్లని వస్త్రాలు పేదవారిని రీతినే ధరించేవారు. శరీరాన్ని చలినుండి కాపాడుకొనుటకు దుప్పటియైనా లేక ఆరుబైట పరుండేవారు. తాళ్ళపత్రాలు, తనపై ఉత్తరీయం తన పడక. క్రైస్తవుడని ఇంటికి ఎవరూ రానిచ్చువారు కారు.

**(సశేషం)**

సాక్ష్యము

# దైవశక్తి ప్రార్ధనా మందిరము

**రాసామి నతనయేలు, కొత్తపట్నం**

ప్రకాశం జిల్లా రామాయపట్నం మా స్వగ్రామము. మేము పల్లెవారము. మా తండ్రి రాసామి మీరా సాయెబు. అంకమ్మ మా తల్లి పేరు. మేము అయిదుగురు అన్న దమ్ములము, ముగ్గురు అక్కచెల్లెళ్ళు. మూడవవాడిని నేను. నా పేరు వెంకట రమణయ్య.

నేను చదువుకోలేదు. ఊహ తెలిసిన తర్వాత 12 సంవత్సరాల వయస్సు నుండి సముద్రములో చేపలు పట్టడానికి (వేట)కు వెళ్ళేవాడిని.

నేను 18 సంవత్సరాల వయస్సులోనే మద్రాసుకి వెళ్ళి చేపలు ఎగుమతి చేస్తుండేవాడిని. బాగా సంపాదించుట ప్రారంభమైంది.

ప్రకాశం జిల్లా చినగంజాము వాస్తవ్యులు వేగు పోలయ్య, కిష్టమ్మగారల జ్యేష్టకుమార్తె కోటమ్మతో రామాయ పట్నంలో వివాహము జరిగింది.

పెండ్లయిన మూడు సంవత్సరాలకు ఇద్దరు పిల్లలు జన్మించారు. అబ్బాయి పేరు శ్రీను, అమ్మాయి పేరు శ్రీదేవి.

మా అన్న స్నేహితుడు సుబ్బారావు ముత్యాల వ్యాపారం చేస్తున్నట్లు చెబుతూ వచ్చేవాడు. నా సంపాదన చూసి ఓ రోజు ఒక వెయ్యి రూపాయలు తెచ్చి నాకు ఇచ్చి 'ఇవి మార్చుకో, కోట్లు లక్షల వ్యాపారం' అని చెప్పి నన్ను మోసపు వ్యాపారం చేయించాడు. ఇంత కష్టం చేసే కంటే తేలికగా డబ్బు సంపాదించటం మేలు అని ప్రారంభించాను. నేను ఆ వెయ్యి రూపాయలు తేలికగా మార్చుకున్నాను. అవి దొంగ నోట్లు అని చెప్పారు. కానీ అవి మంచినోట్ల వలె మారాయి. తర్వాత 'లక్షరూపాయలు తీసుకొని రా! మూడు లక్షలు దొంగనోట్లు ఇస్తామ'ని కారులో వచ్చి నాతో మాట్లాడారు. నేను నా సొంత డబ్బు, నా కష్టార్జితం, ఇంకా మద్రాసులో యాభై వేలు తెచ్చి వారికి ఇచ్చాను. ఆ తర్వాత డబ్బుల కోసం నన్ను రోజు తిప్పించడం ప్రారంభించారు.

మూడు నెలలు డబ్బులకోసం వాళ్ళ చుట్టూ తిరుగుతూ సినిమాలు చూస్తూ, నడిజామున ఇంటికి వచ్చి తిని అన్నం తిని, కావలి స్టేషన్‌లో పండుకొనేవాడ్ని. చివరికి వాళ్లు మా దగ్గర డబ్బులు లేవు. మేము నలుగురం వాడుకు న్నాము. ఎవరికి చెబుతావో చెప్పుకో! అన్నారు.

నేను సైకిల్ చైను తీసుకొని వాళ్ళ వెంబడి వచ్చిన దొంగ పోలీసును కొట్టాను. అప్పుడు ఆ నలుగురిలో రమేష్ అనే అతను నన్ను కర్రతో కొడితే, చేయి పగిలి రక్తం వచ్చింది. వాళ్ళు టీ పొడితో నా చేతికి కట్టుకట్టి రెండు వందల రూపాయలు ఇచ్చి నన్ను కావలి కచేరిమిట్ట దగ్గర రైలు పట్టాల వద్ద పడేశారు.

అప్పుడు నేను రేపల్లె దగ్గర నిజాంపట్నంలో మా నాన్న స్నేహితుడు కోటయ్యకి చెప్పాను. ఆయన ఇంక వాళ్ళ జోలికి పోవద్దు. వాళ్ళు నిన్ను చంపేస్తారు అని చెప్పి కొంచెం డబ్బులు ఇచ్చి ఇంటికి పంపాడు. కాని రెండు నెలలు కావలిలోనే ఉండి, ప్రతిరోజు వాళ్ళ దగ్గరకు వెళ్ళేవాడిని. అందర్నీ డబ్బులు అడుక్కుంటూ అన్నం తిని, తెట్టు స్టేషన్‌లో పండుకొనేవాడ్ని. అలా రెండు నెలలు గడిచాయి. మా అమ్మ తెట్టు స్టేషన్‌కి అన్నం పంపించేది. చివరికి విసుగు పుట్టి రైలు క్రింద పడి చస్తామనుకున్నాను.

ఒక పాత స్నేహితుడు ఎరికల వాళ్ళ కుర్రవాడు వెంకటరమణ అనే అతను వచ్చి నా వెంబడి తిరుగు, నీకు లక్ష రూపాయలు ఒక్క రోజులో వచ్చే వ్యాపారం చూపిస్తా నన్నాడు. అతనితో కలసి చిలకలూరిపేట, మార్టూరు, తిప్పేరు పగలు ఇద్దరిద్దరుగా ఊరంతా తిరిగాను. మనిషికి ఒక కత్తి, ఒక డమ్మీ తుపాకి, నడుముచుట్టూ కంకరరాళ్ళు కట్టుకొని ఓ ఇంటికి వచ్చి నన్ను గేటు వద్ద పెట్టి, లోనికి వెళ్ళి ఇంట్లో వాళ్ళని కొట్టి డబ్బు తీసుకొని పరారయ్యే వాళ్ళము.

మార్టూరులో ఒక ఇంటికి వెళ్ళాము. లోపలకి వెళ్ళారు. వాళ్ళని కొట్టబోయేటప్పటికి వాళ్ళకేకలకు ఆ ఊరి వారంతా ఒకటై మామీదకు వచ్చారు. మేము కట్టుకున్న రాళ్ళు వారిపై విసిరి పారిపోయాము. ఆవిధంగా రెండు మూడు నెలలు వాళ్ళ వెంబడి తిరిగాను. వాళ్ళు అన్నం పెట్టిస్తారు. వారికి చెడ్డ అలవాట్లు ఉన్నాయి. నాకు భయం వేసేది. ఇస్తానన్న డబ్బు ఇవ్వలేదు. వాళ్ళని వదలి రామాయపట్నం వచ్చి పొలం పని చేసుకుంటు చేపల వేటకు పోతుండేవాడిని.

వెంకటరమణ అనే ఎరికల వ్యక్తి ఓ రోజు పొలం వద్దకు సాయంకాలము నాలుగు గంటలకు వచ్చాడు. రాగి చేను పెరుకుతున్నాను. అప్పుడు నన్ను నెల్లూరుకు జీపులో యస్.ఐ. తీసుకొని వెళ్ళాడు. జీపులో నన్ను కొడుతూ ఎరికల వాళ్ళ విషయం అడుగుతూ కొట్టాడు. మరలా కొట్టాలని

పోలీసు స్టేషన్‌లో పెట్టారు.

మా తల్లిదండ్రులకు కబురు చేస్తే రాలేదు. మా ఊర్లో విచారిస్తే నేను మంచివాడిని అని తెలుసుకొని, నాగేశ్వరరావు యస్.ఐ. టూటౌన్, నువ్వు ఆ ఊరిలో ఉండవద్దు. ఎక్కడికయినా వెళ్ళిపో అని నన్ను పంపించాడు.

మా బంధువుల ఊరు కొత్తపట్నం వచ్చాను. ఒక బోటు ఎక్కి చేపలు పడుతుంటే విశాఖపట్నం నుండి వచ్చిన ఓ సాయెబు నన్ను విశాఖ రమ్మన్నాడు. ఇక్కడ నుండి వెళ్ళిపోతే మంచిదని నేను విశాఖ వెళ్ళిపోయాను. ఆ సాయెబు పేరు కరీము. ఇరవైరోజులలో ఐదు లేక ఆరు వేలు ఇస్తానన్నాడు. ఐదునెలల తర్వాత నా కుటుంబాన్ని తీసుకొని వెళ్ళి, విశాఖలో బీచ్ వెంబడి జాలరిపేటలో కాపురం పెట్టాను. అదివరకు నష్టం వచ్చే వేట, తర్వాత లాభాలు వచ్చాయి. మేనేజ్‌మెంటు అంతా నాకిచ్చి అతను వాచీల వ్యాపారం చేసుకొనేవాడు.మేమిద్దరం కలసి తాగేవాళ్ళము. తుఫాను రోజుల్లో నేను – మాకు రేడియో కొనివ్వు, తుఫాను హెచ్చరిక వింటాము అని అతనిని చాలాసార్లు అడిగాను. ఇన్సూరెన్సు కట్టుకో, మేము చనిపోయినా నీకు లక్షలు వస్తాయి అని చెప్పాను. నా మాట వినలేదు. అల్లా ఉన్నాడు అని అనేవాడు. అతనికి ఆరుగురు ఆడపిల్లలు, ముగ్గురు మగపిల్లలు.

ఒకసారి తుఫాను వచ్చింది. పదవ నెంబరు జెండా ఎగురవేశారు. అయిదు వందల కేజీలు సన్న రొయ్య పడుతుంది. నేను నిద్రపోతున్నాను. దేవుడు మాట్లాడాడు. నువ్వు మీడియేటరుకి డబ్బు కట్టలేవు అనే మాట వినిపించింది. మీడియేటరు రామాయపట్నంలో ఉన్నాడు. ఆయనకు మా అన్నదమ్ములు ఇద్దరం కలిసి ముప్పైవేలు ఇవ్వాలి. ఆ డబ్బు కడతానని మా తమ్ముడ్ని కూడా తీసుకొని వచ్చాను.

తుఫాను ఎక్కువయింది. తుఫాను ఒరిస్సా వైపు మమ్ములను తీసుకొని వెళ్తుంది. ఇంతలో బోటులోకి నీళ్ళు వస్తున్నాయి. రాత్రంతా నీళ్ళు మోటార్లుతో తోడుతున్నాము. చాలామంది బోటులను ముంచి పారిపోయి ప్రాణం కాపాడుకొన్నారు.

మేము అలా చెయ్యదలచుకోలేదు. బోటును కాపాడాలని అనుకొన్నాము. రెండవరోజు తుఫాను కొంచెం తగ్గింది. వెనక్కి వస్తున్నాము. చెట్లు కనబడ్డాయి. తుఫాను ఎక్కువ అయింది.సముద్రంలో అక్కడక్కడ శవాలు తేలుతూ వస్తున్నాయి. రాత్రి తొమ్మిది గంటలు అయింది. కోనార్కులో ఉన్నాము. ఒక వెలుగు నాకు కనబడుతున్నది. నేనొక్కడినే చూస్తున్నాను. ఎవరు చూడలేదు. ఎవరూ దూకవద్దు అన్నాను. మా తమ్ముడు నాతో ఉన్నాడు.

బోటు మునగటం ప్రారంభమయింది. ఒడ్డు దగ్గరలో ఉందని అందరిలో పెద్దాయనను తాడు కట్టి దించాము. నువ్వు బ్రతికితే కేక వెయ్యి అన్నాము. అరగంట తర్వాత పెద్ద కేక వేశాడు. అతనికిచ్చిన తాడు ఈ కొస పట్టుకొని మిగిలిన ఆరుగురము ఒడ్డు చేరాము. ఆయిలు బనీన్లు, డ్రాయర్ల మీద ఉన్నాము.

నేను లీడరును కనుక బోటుని ఒడ్డుకు లాగుదామన్నాను. మూడు నాలుగు రోజులు అన్నం లేకుండా ఉన్నాము. కోనార్క్ ఊర్లోకి వచ్చాను. 'తుని' వాళ్ళు అక్కడ ఉన్నారు. చేపలు పట్టేవారు చంద్రబాబు గెలిచాడని ఫలహారం పంచిపెట్టారు. ఊరి పెద్దలు రెండు వందలు ఇచ్చారు. 'కుర్దా' స్టేషన్ వచ్చాము. వైజాక్‌కి దొంగబండి ఎక్కి వచ్చాము. కరిమాకు చెప్పాము. వాళ్ళు కార్లు వేసుకొని బయలుదేరారు. నేను వారితో కోనార్కు వచ్చి బోటు చూపించాను. కోనార్క్ కి సాయంకాలం నాలుగు గంటలకు చేరాము.

పదిహేను లక్షలు విలువచేసే టేకు బోటు అది. దానిని ముక్కలు ముక్కలుగా నరికారు. ఒరియా వాళ్ళు తగాదాకి వచ్చారు. మాతో ఒక ఒరియా అతను వాళ్ళతో తగాదా వద్దని చెప్తే, వైజాక్ వచ్చాము.

చిన్నతనము నుంచి దేవుళ్ళయెడల ఎంతో భక్తిగా ఉండే వాళ్ళం. మా పితరులందరు మా కులంలో పూజారులు. అందువలన నేను రాములవారి దేవాలయంలో పూజారిగా ఉండి సాయంకాలం ప్రతిరోజు పూజచేసి అందరికి పలహారంపెట్టెవాడ్ని. దేవతలందరికీ పూజ చేసేవాడ్ని. విజయవాడ కనకదుర్గమ్మ గుడికి వెళ్ళేవాడ్ని. కొత్తపట్నం జాలమ్మ దేవర పూజలుచేసాను. ఈ దేవుళ్ళెవ్వరూ నన్ను కాపాడలేదు.

తరువాత వైజాక్ అవతల కుళ్ళు కాలవ దగ్గర మరియమ్మ గుడికి వెళ్ళడం ప్రారంభించాను.

మా బాబాయి ఒకరోజు మరియమ్మ యేసుప్రభువు తల్లే కానీ దేవుడు కాదు. యేసుప్రభువునే పూజించాలి అని చెప్పాడు. జాలరపేట ప్రక్క ఒక చర్చికి వెళ్ళటం ప్రారంభిం చాను. ఆ పాస్టరు ఒక బోటుడ్రైవరు. బోటులో జరిగిన దొంగతనానికి

బాధ్యులమని మా స్టాఫ్  ఏడుగురిని ఆయనతో కలిపి పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్ళారు.

ఇక నేను విశాఖపట్నం వదిలి కుటుంబముతో మా ఊరు వచ్చేద్దామనుకున్నాను. కరీమా బంధువులు నా మంచితనము చూసి నాకు రెండు చిన్నబోట్లు ఇచ్చి మా ఊరు వెళ్ళి చేపలు పట్టి, వారికి కొంతభాగం పంపించ మన్నారు.

అక్కడ్నుంచి నేను చినగంజాము వచ్చాను. చినగంజాములో కొంతకాలం వేటకు వెళ్ళాము. అక్కడ మా చిన్నత్త ఇంట్లో పండుకొన్నప్పుడు శీను ఇల్లు కాలిపోతున్నట్లు దర్శనం వచ్చింది. అది దర్శనమని నాకు తెలియదు. అక్కడనుంచి గూండాయపాలెం వచ్చాను. అక్కడ వేట బాగా ఉంటుందని చెప్పారు.

ఒకరోజు తొలివేటలో ముప్పైవేలు రూపాయలు ఖరీదు చేసే సొరచేప పడింది. దానిని అమ్మి మరలా వేటకు వెళ్ళాను. అక్కడ కొందరు వ్యక్తుల వలన వేటతాళ్ళు పాడయ్యాయి. కొన్ని హింసలు కలిగాయి. కొత్తపట్నం వచ్చాను. కొత్తపట్నంలో ప్రార్థనకి వెళ్లడం ప్రారంభించాను. వైజాక్‌నుండి ఒక పాస్టరు గారిని కొత్తపట్నం పిలిపించాను. అతను నా ఇంట్లోనే ఉండి 'చిన్నమంద' అనే పేరుమీద ఆరాధన నడిపించేవాడు. అతని పేరు పౌలు. నాకు ఆయన బాప్తీస్మం ఇచ్చాడు.

నాకు అప్పుడు ఐదు బోట్లు ఉన్నాయి. ఆదివారం బోట్ల వేటకు వదలవద్దని ప్రభువు చెప్పాడు. అయినా నేను ఆదివారం కూడా బోట్లు వదులుతున్నాను. అందరికి చేపలు పడేవి కానీ, నాకు పడేవికావు. బోట్లు కూడా దెబ్బతిన్నాయి.

అప్పుడు నేను ప్రభువుకు ప్రార్థించి, క్షమాపణ అడిగాను. ఆదివారం వేట మానేశాను. అప్పటినుండి ఎవరికి పడకపోయినా రొయ్య నాకు పడేది. బాగా సంపాదన పెరిగింది. ఇల్లు స్థలం కొని గవర్నమెంటు ఇచ్చిన ఆరు సెంట్లు దానికి తోడు చేసి ఇల్లు కట్టాను.

పల్లెపాలెం వద్ద పెద్ద ఊరిలో ప్రార్థన పెట్టమ న్నాడు. పౌలు విశాఖ వెళ్ళిపోయాడు. శ్యామలమ్మకి నా ఆస్థి అమ్మి, ఋణాలు తీర్చాను. దేవుని ప్రార్థన చేశాను. 25 సెంట్లు నలభై వేల రూపాయలకు కొన్నాను. రెండు రూపాయల వడ్డీకి ఇరవై సెంట్లు కొన్నాను.

ఎల్లమ్మ, మా కుటుంబము కలిసి చర్చి కట్టాము. మణెమ్మ, ఎల్లమ్మ, ఆనందం, నేను, నా భార్య కూడా కలిసి పనిచేసాము. ఒక్కరు కూడా ఒకరూపాయి సహాయం చెయ్యలేదు. శ్యామలమ్మ ద్వారా ఆ స్థలం దేవుడు నాకిచ్చి ఒక దారిచూపాడు.

తర్వాత రాజమండ్రిలో దహించు అగ్ని అనే తామస్ గారి దగ్గర చేరి బైబిలు ట్రైనింగు అయ్యాను. నా భార్యకు బాప్తీస్మము అక్కడే ఇచ్చారు. ఇప్పుడు ఆమె పేరు కృపమ్మ, నా పేరు నతనయేలు, అబ్బాయి పేరు విల్సన్ రాజు, అమ్మాయి పేరు శ్రీదేవి.

ఇప్పుడు పల్లెపాలెంలో పెద్ద ఊరు దగ్గర కారుణ్య నగర్‌లో బేస్తవారు అరవై కాపరాలు ఉన్నాయి. అక్కడ ఆరాధన చేస్తున్నాను. పల్లెపాలెంలో బీచ్ దగ్గర ఒక ఆరాధన నడిపిస్తున్నాను. ప్రభువు నాకు దర్శనాలిచ్చాడు. క్రొత్త పట్నంలో కృపమ్మ వాళ్ళ నాయనమ్మ ఇంట్లో పండుకొని ఉంటే ఉరుములు, మెరుపులతో ప్రభువు ప్రత్యక్షమై ప్రార్థన చెయ్యి దెయ్యాలు పోతాయి అనే స్వరం విన్నాను. ఒకరోజు శ్యామలమ్మకి అమ్మేసిన ఇంట్లో నిద్రపోతుంటే గొప్ప వెలుతురుతో ప్రభువు దర్శనం చూశాను.

ఇప్పుడు వేటకు వెళ్ళటం మానివేశాను. నా కుటుంబములో నా భార్య, కొడుకు రక్షింపబడకముందు నా మీద తిరుగుబాటు చేసేవారు. ఇప్పుడైతే రక్షణ పొంది నాతో సహకరిస్తున్నారు. కొడుకు కొత్తపట్నంలోనే పదవ తరగతి చదివి, ఒంగోలులో ఇంటర్ చదివాడు. రాజమండ్రిలోని అంబాజీపేటలో వజ్రకుమార్ అనే పాస్టరు మా అబ్బాయిని కర్ణాటకలో బైబిల్ ట్రైనింగ్‌కి పంపించాడు.

మా పల్లెపాలెంలో కూడా అనేకమంది ప్రభువు బిడ్డల్ని పిలిపించి, పదిమందికి బైబిల్ ట్రైనింగ్ ఇచ్చాను. నా పనులన్నిటిలో సిలివెల్ల శ్యామలమ్మ గారు ఎంతో సహకరిస్తుంటారు. సలహాలిస్తుంటారు. అదే విధంగా హన్నాకృప ఎడిటర్ గారు కొత్త పట్నం వచ్చినప్పుడు నన్ను పిలిపించి నా సాక్ష్యం హన్నాకృప పత్రికకు ఇవ్వమని చెప్పారు. ఈ సంవత్సరం క్రాంతినగర్‌లో బైబిల్ ట్రైనింగ్ చేయించాలని ప్రార్థిస్తున్నాను. నా అడ్రసు – రాసామి నతనయేలు, దైవశక్తి ప్రార్థనా మందిరము, పల్లెపాలెం, కొత్తపట్నం, ప్రకాశం జిల్లా.

**(సమాప్తం)**

# మరనాథ వేద పాఠశాల - విశాఖ

## మరనాథ విశ్వాస సమాజపు పరిచర్య

**'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'**

**దైవజనులు**

**'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?**
**ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?'**
**రోమా 10:14**

**శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు**

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు దేవుని పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాథ వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

**వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.**

**భోజనము, వసతి : ఉచితం; బోధనా భాష : తెలుగు**

**స్త్రీలకు ప్రత్యేక వసతి**

**ప్రత్యేకతలు**

విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

**ఏప్రియల్ 10 నుండి మే 20 వరకు 6 వారముల ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహించబడును.**



**అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేది :**
**2011 జూన్ 10**

వివరములకు :
రెవ. **శిరిపురపు సైలస్ ప్రకాష్** M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాథ వేద పాఠశాల, ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949277334, 0891 - 2793296, 2504847

సీరియల్

# సువార్తలలోని యేసు కథ

110

యేసుప్రభువు ఇంకా 'పెరియా' ప్రాంతంలోనే ఉన్నాడు. ఆయన ఇప్పటిదాకా చెప్పిన తప్పిపోయిన కుమారుని కథకు వారు అంటే పరిసయ్యుల, సద్దూకయ్యుల స్పందన ఆయనకు తెలుసు.

ఈసారి ఆయన తన శిష్యులతో ఇలా చెప్పాడు. ఒక ధనవంతుని యొద్ద ఒక గృహనిర్వాహకుడు ఉన్నాడు. ఇతనికి యజమానుని ఆస్థి అంతటి మీద అధికారము ఉంటుంది. సహజముగా ఒక వ్యక్తి యొక్క సంగతంతా పరిశీలించిన తర్వాతనే అతనికి గృహనిర్వాహకునిగా పని ఇస్తారు. మొదట్లో ఈ ధనవంతుని గృహనిర్వాహకుడు చాలా మంచివాడే. కాని యజమాని యొక్క ధనము, అన్యులతో పరిచయాలు అతనికి వ్యక్తిగత ఖర్చులు ఎక్కువై డబ్బు విషయంలో పొరపాట్లు చేసాడు.

ఇప్పుడు యజమాని వచ్చి అతని పిలిపించి అతనిని గృహనిర్వాహకునిగా ఉండనవసరం లేదు కాబట్టి అతనికి అప్ప జెప్పినదంతా యజమానికి లెక్క చెప్పవలసి ఉన్నది. గృహనిర్వాహకుడు చిక్కులో పడ్డాడు. ఈ ఉద్యోగము పోతే బ్రతకడానికి మార్గము ఏమిటి? కష్టపడి పని చెయ్యలేడు. ఇతరుల దగ్గర అడుక్కోలేడు. కనుక తన దగ్గర ఇంకా అధికారము, డబ్బు ఉన్నప్పుడే తన దగ్గర తన అదికారమును ఉపయోగించి మంచితనముతో మనుష్యుల హృదయాలలో చోటు సంపాదించుకోవాలనుకొన్నాడు. ఇంతకుముందు నిత్యనివాసములో చేరటానికి ధనాన్ని ఎలా ఉపయోగించాలో తెలియదు. తను ఆలోచించలేదు.

"సిరి" అనేది అన్యాయమైనది. సిరి మోసం చేస్తుంది. కాబట్టి ఆ అన్యాయపు సిరితోనే స్నేహితులను సంపాదించుకోవాలి. "సిరి" అది చందా డబ్బులయినా అన్యాయము చేసిపోతుంది. కనుక సిరిని ప్రేమించకుండా సిరి ద్వారా మానవుల హృదయములో స్థలం సంపాదించు కోవటానికి తన యజమానుని ఋణస్తులలో ఒక్కొక్కని పిలిచి నీవు నా యజమానునికి ఎంత బాకీ ఉన్నావని అడిగితే నూరు మణుగుల నూనె అని చెప్పాడు. నీవు దానిని యాభయి మణుగులుగా వ్రాసుకోమని చెప్పాడు. తర్వాత మరియొకని తో నీవు నా యజమానునికి ఎంత అచ్చియున్నావని అడిగాడు. వాడు నూరు తూముల గోధుమలు అని చెబితే దానిని యాబయి తూములుగా మార్చుకోమన్నాడు. ఆవిధముగా తన దగ్గరున్న అన్యాయపు సిరితో తనకు శాశ్వత ఆశ్రయము కల్పించగలిగిన స్నేహితులను సంపాదించు కున్నాడు.

దేవుడు – మన చేతికిచ్చిన ఏ విధమైన సిరి అయినా అది మనలకు అన్యాయము చెయ్యకముందే దానితో ఈ లోకములో స్నేహితులను సంపాదించు కొమ్మన్నాడు. సిరితో మనం ఈలోకములో ఘనతను సంపాదించుకొంటే ఆ ఘనతగా మనము ఎంచినది దేవుని దృష్టికి అసహ్యము అని చెప్పాడు.

మనము కట్టుకొనిన ఇల్లయినా, మనం ధరించిన వస్త్రములయినా చివరికి తినే అన్నమయినా మనుష్యులలో ఘనముగా ఎంచబడునదంతయు మనము సిరిని హెచ్చించి తెచ్చుకొన్నది. అది ఇతరుల కంటే నిన్ను ఈ లోకములో హెచ్చించవచ్చును కానీ అది – దేవుని దృష్టికి అసహ్యము అని ప్రభువు చెప్పాడు. అయితే లోకములో ఘనమైనవానిగా ఎంచబడిన ధనవంతుడొకడు సన్నపు నార వస్త్రములు ధరించుకొని ప్రతిదినము బహుగా సుఖపడుచుండెడివాడు. అతను ఘనమైనవాడు. అతని ఇంటివాకిట లాజరు అనే దరిద్రుడు కురుపులతో నిండినవాడై ఘనమైనవాని భోజనపు బల్ల క్రిందపడిన రొట్టెముక్కలు బయట పడవేస్తే ఆ ముక్కల కొరకు వాకిట కనిపెట్టుకొనియుంటే కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను.

ఇంతవరకు పరిసయ్యులకు, సద్దూకయ్యులకు వారి కండ్ల ఎదుట రోజు జరిగే సంగతినే ప్రభువు చెబుతున్నాడని వింటున్నారు.

ఇప్పుడు కథ మారింది. ఆ దరిద్రుడు చనిపోయాడు. అతని ఆత్మను దేవదూతలు వచ్చి తీసుకొని వెళ్ళి అబ్రాహాము దగ్గర వదిలారు. అతని శరీరాన్ని అసలు పాతి పెట్టారో లేదో! ధనవంతుడు కూడ చనిపోయిన తర్వాత ఘనముగా పాతిపెట్టారు.

**(సశేషం)**

# ప్రార్థనా వీరులు

కిన్నెర రూబెన్

**రెవ.జాన్ డూస్మన్ – భయపడిన దొంగలు :–**

క్రీ.శ. 1895లో క్లౌ దొరగారి ఆహ్వానము మేరకు ఇండియా వచ్చిన 25 మంది మిషనరీలలో రెవ. జాన్ డూస్మన్ ఒకడు. ఆయన గురజాలకు మిషనరీగా నియమింప బడ్డాడు. ఈయన పల్నాడు ప్రాంతమంతా తిరిగి లూథరన్ మిషన్ లేని గ్రామాల్లో సువార్తను ప్రకటించారు. మాచర్ల గురజాలు, పిడుగురాళ్ళ పల్నాడు ప్రాంతంగా పరిగణింప బడేవి. ఈ ప్రాంతానికి ప్రథమ మిషనరీగా వచ్చిన జాన్ డూస్మన్ చాలామంది విగ్రహారాధికులను క్రైస్తవులుగా మార్చారు. ఆయన అన్ని కులాల వారికి క్రీస్తు సువార్తను ప్రకటించారు. ముఖ్యంగా శూద్ర, యానాది, ఎరుకల, బుడబుక్కల, వంటి సంచార జాతుల వారిని రక్షణ మార్గం లోకి నడిపించాడు. ఈయన వినుకొండకు ఇన్‌ఛార్జి మిషనెరీ గా ఉన్నారు.

డూస్మన్ దొర గురజాల నుండి వినుకొండకు సైకిలుపై ప్రయాణించేవాడు. ఇలా ప్రయాణం చేసే దొరను ప్రజలు వింతగా చూసేవారు. దొర అందర్నీ పేర్లు పెట్టి ప్రేమగా పిలిచేవాడు. సంఘాల్లో ఉజ్జీవ సభలు జరిగించే వాడు. ఒకసారి డూస్మన్ దొర సైకిలుపై వినుకొండ వెళ్తున్నాడు. దారిలో నాయకురాలి కనుమ దగ్గర దోపిడి దొంగలు ఆయనను అడ్డగించారు. దొర సైకిలు దిగి వారితో ఇలా అన్నాడు – అయ్యలారా! నా దగ్గర డబ్బు ఉన్నది. అది దేవుని (సేవకై ఉపయోగించే) డబ్బు. అయినా దానిని మీకు ఇస్తాను. ముందు ప్రార్థన చేసి తర్వాత ఇస్తాను. మీరంతా కండ్లు మూసుకోండి అని చెప్పి దేవున్ని ప్రార్థించాడు. ప్రార్థన అయిపోయిన తర్వాత దొర దొంగలను పిలిచాడు. ఎంతసేపు పిలిచినా వాళ్ళు లేవలేదు. అందరు మైకం కమ్మిన వారివలె ఉండిపోయారు. దొర వెళ్ళిపోయిన తర్వాత ఇరవై నుంచి ముప్పై నిమిషాలకు దొంగలు మేల్కొన్నారు. అందరూ ఆశ్చర్యపోయారు. ఈయన నిజంగా దేవుని మనిషి. మన అదృష్టం బాగుండి మైకంలో పడిపోయాము. లేకుంటే చచ్చిపోయే వాళ్ళమే! అనుకున్నారు. ఆ తర్వాత వాళ్ళు మరెప్పుడు దొరగారి జోలికి పోలేదు.

డూస్మన్ దొర దొంగలుగా జీవించే ఎరుకలవారి జీవితాలు మార్చడానికి (రెవ. బాడెన్‌తో కలిసి) ఎంతో కృషి చేసాడు. బిట్రగుంట దగ్గర కప్పరాలతిప్ప గ్రామంలో వారికి పునరావాసం ఏర్పాటు చేశాడు. తర్వాత అక్కడి వారిలో చాలామంది దొంగతనాలు మానివేసి, బాగా చదువుకొని, మంచి వృత్తులలో, మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారు. డూస్మన్ మొదటి భార్య 1915లో గుంటూరులో, రెండవ భార్య 1922లో అమెరికాలో చనిపోయారు. అయినా ఆయన నిరాశపడక, బెదరక 1939 వరకు వినుకొండ మిషనెరీగా పనిచేశారు. ఆయనకు భారతదేశ వాతావరణం సరిపోలేదు. ఆరోగ్యం క్షీణించసాగింది. ఆయన అమెరికా వెళ్ళి అక్కడ ప్రభువు సన్నిధికి చేరాడు.

**ఇశ్రాయేలు దేవుడు :–**

ఈ సంఘటన నర్సారావుపేటలో జరిగింది. 1944ప్రాంతంలో ఒక సాయంకాలం, సమయం సుమారు ఆరు గంటలు. మాటలు సరిగా రాని మూడు సంవత్సరాల వయస్సున్న ఒక బాలుడు అప్పుడే స్నానంచేసి నడుముకు చిన్న తువ్వాలు చుట్టుకొని ఇంటిముందు నిలబడి ఉన్నాడు. రోడ్డు మీద వెళ్తున్న సినిమా బండిని, దాని వెంట వెళ్తున్న పిల్లల గుంపును అనుసరించి సినిమా హాలు వరకు వెళ్ళాడు. ఏడుస్తున్న ఆ పిల్లవాడిని ఒక మిఠాయికొట్టు యజమాని ఆదరించాడు. తన ఇంటికి తీసుకొని వెళ్ళాడు. అన్నం పెట్టి, బట్టలు ఇచ్చాడు. అయిదు వారాలు గడిచిపోయాయి. ఆ పిల్లవాని కోసం తల్లిదండ్రులు, బంధువులు అన్నిచోట్ల వెదుకుతున్నారు. కానీ పిల్లవాడు దొరకలేదు. ఎందుకంటే ఆ బాలుని స్వగ్రామం పది మైళ్ళ దూరంలో ఉన్న సంత మాగులూరు. బంధువుల ఇంటికి వచ్చాడు. ఇక్కడ అతడిని ఎరిగినవారు ఎవరూ లేరు. ఒకరోజు ఉదయం తండ్రి వీధిలో పోతుంటే చూసిన ఆ పిల్లవాడు 'నాన్నా!' అని పెద్దగా పిలిచాడు. తండ్రి పరుగున వచ్చి కుమారుణ్ణి ప్రేమతో కౌగిలించుకున్నాడు. తప్పిపోయి దొరికిన కుమారుని చూసి అత్యానందభరితుడయ్యాడు. మిఠాయి అంగడి యజమానికి ధన్యవాదాలు చెప్పి కుమారుణ్ణి ఇంటికి తీసుకొని వెళ్ళాడు.

ఆ బాలుడు పెరిగి పెద్దవాడయ్యాడు. తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్ళి సైన్యంలోచేరాడు. అని 1966లో ఇండియా – పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న రోజులు. ఇండియా సైనికులు పంజాబు రాష్ట్రంలో సరిహద్దు వెంబడి కాపలా కాస్తున్నారు. శత్రువులు మన దేశంలోకి చొచ్చుకొని రాకుండా రాత్రింబవళ్ళు ఎంతో జాగరూకులై పహారా కాస్తున్నారు. వాళ్ళు సరిహద్దు వెంట బంకర్లు (నలుగురు దాగుకొని ఉండదగిన గుంటలు) త్రవ్వుకొని శత్రువులకు కనిపించకుండా వాటిలోనే ఉంటున్నారు. ఒక రాత్రివేళ, కొంచెం దూరంలో ఉన్న వేరొక బంకరులోని మిత్రులు ఈ యువకుణ్ణి ఆహ్వానించారు.

ఆ రాత్రికి తమ దగ్గర ఉండి మంచి హిందీ పాటలు వినిపించమని కోరారు. యువకుడు రహస్యంగా వాళ్ళ బంకరుకు వెళ్ళాడు. అందరు కలిసి రాత్రి చాలాసేపటి వరకు నవ్వులతో, పాటలతో గడిపారు. రాత్రి రెండుగంటల తర్వాత వాళ్ళకు ఒక యుద్ధ ట్యాంకరు తిరిగి వెళ్ళిన శబ్దం, మధ్యలో బాంబుల శబ్దం వినిపించాయి. ఎక్కడో ఏదో ఘోరం జరిగింది అనుకొన్నారు. ఉదయాన్నే వెళ్ళి చూస్తే ఆ యువకుడు ఉండిన బంకరులోని ముగ్గురు సైనికుల, ఇంకా కొన్ని బంకర్లలోని పది, పన్నెండు సైనికులు బాంబుల దాడికి మరణించి ఉన్నారు. తన ప్రియమిత్రులు చనిపోయినందుకు ఆ యువకుడు చాలా బాధపడ్డాడు. అయితే ఆశ్చర్యరీతిగా తనను ప్రక్క బంకరుకు పంపించి కాపాడిన దేవదేవునికి కృతజ్ఞతలు తెలిపాడు. ఆ యువకుడు మిలటరీ నుండి వచ్చిన తర్వాత పెండ్లి చేసుకొన్నాడు. నలుగురు పిల్లలకు తండ్రి అయ్యారు. ప్రస్తుతం ఒక క్రైస్తవ మాసపత్రికకు సంపాదకునిగా ఉన్నాడు.

ఆ యువకుని పేరు డి.జె. ప్రకాశ్.

పైసంఘటనను గురించి వినిన మనకు ఈ బైబిలు వాక్యము జ్ఞాపకం వస్తుంది. “ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు, నిద్రపోడు”(కీర్తనలు 121:4)

**కోపపడిన దొర :-**

ఈసంఘటన నర్సారావుపేటలో 1910 – 12 మధ్యకాలంలో జరిగింది. అప్పుడు నర్సారావుపేటలో బాప్టిస్టు మిషన్ తరపున రెవ.ఇ.ఇ.సిలిమన్ మిషనెరీగా పని చేస్తున్నాడు. ఆయన మరదలు పేరు మేరి కర్ట్జ్. ఆమె చాలా చురుకైన యువతి. సువార్త సేవ పట్ల అధిక ఆసక్తి, పట్టుదల కలిగిన మిషనరి. ఆ సమయంలో సిలిమన్ దొర క్రైస్తవుల కొరకు పట్టణం మధ్యలో ఒక మంచి దేవాలయం నిర్మింప తలపెట్టాడు. అందరికి అందుబాటులో ఉండునట్లు కుమారి మేరి ఆయన ప్రయత్నానికి తన పూర్తి సహకారం ఇచ్చింది. ఆమె 1911లో అమెరికా వెళ్ళిన సమయంలో అక్కడ చాల సంఘాలు దర్శించి, కానుకలు సేకరించి తెచ్చింది. ఇండియాకు వచ్చిన తర్వాత ఏప్రిల్ నెలలో బాగా ఎండలు కాస్తున్న సమయంలో చాల గ్రామాలు తిరిగి సువార్తను ప్రకటించింది. ఆమె వడదెబ్బ తగలి అకస్మాత్తుగా మరణించింది. ఆమె మరణం మిషనెరీలను, క్రైస్తవులను దుఃఖసాగరంలో ముంచివేసింది. తర్వాత నిర్మింపబడిన దేవాలయానకి “మేరి కర్ట్జ్ మెమోరియల్ చర్చి” అని పేరు పెట్టబడింది.

చర్చి నిర్మాణం జరుగుతోంది. రాళ్ళు, సున్నము, ఇటుకలతో గోడలు కట్టబడ్డాయి. దూలములకు, రేపర్లకు బర్మా టేకు ఉపయోగింపబడింది. పైకప్పు కోసం మంగుళూరు నుండి పెంకులు తెచ్చించారు. అవి గూడ్సు రైలు ద్వారా వచ్చాయి. రైల్వే స్టేషనులో కొన్ని వందల పెంకులు పేర్చబడి ఉన్నవి. వాటిని పగలకుండా చర్చి దగ్గరికి చేర్చాలంటే మనుష్యులు మోయడమే మంచిది అనుకున్నారు. అందువల్ల బోర్డింగు పిల్లలు తలా రెండు లేక మూడు పెంకులు తలలపై పెట్టుకొని చర్చి దగ్గరికి మోస్తున్నారు. పని మధ్యలో ఇద్దరు పిల్లలకు దప్పిక అయింది. వాళ్ళు స్టేషన్‌లో ఉన్న మంచినీటి కొళాయి దగ్గరికి వెళ్ళి నీళ్ళు తాగుతున్నారు. వాళ్ళను స్టేషను మాస్టరు చూశాడు. ఆయనకు పట్టరాని కోపం వచ్చింది. వాళ్ళ దగ్గరికి వెళ్ళి పేరుతో (మాల, మాదిగ వెధలు అని) తిట్టాడు. చెంపలపై కొట్టాడు. బాగా తిట్టి అక్కడినుండి తరిమి వేశారు. దొరకు ఏడుస్తున్న ఆ ఇద్దరు పిల్లలు కనిపించారు. వాళ్ళను కారణం అడిగాడు. వాళ్ళు జరిగిన విషయమంతా చెప్పారు. దొర చాలా బాధపడ్డాడు. ఆయనకు చాలాకోపం వచ్చింది. ఆయన వెంటనే రైలుస్టేషనుకు వెళ్ళాడు. స్టేషన్ మాస్టరును బయటికి పిలచి కోట్టాడు. స్టేషన్ మాస్టరు బిత్తరపోయాడు. ఆయన తనను ఎందుకు కొట్టాడో మాస్టరుకు బొత్తిగా అర్థం

**తరువాయి భాగం8 వ పేజీలో**

# North East West South వార్తలు

## హన్నాకృప మెమోరియల్ చర్చ్ సమర్పించు
## యేసుతో ఐదు అద్భుత పండుగ రోజులు
# యూత్ క్యాంప్ మే 23 నుండి 28 వరకు

**సోమ,మంగళ, బుధ, గురు, శుక్ర, వారాలు**

**జాయ్‌ఫుల్ ప్రోగ్రామ్ :**

'చక్కని విశాలమైన ప్రదేశంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనమైన స్నేహితులతో, మనోహరమైన సంగీతముతో, క్రీస్తుతో ఆనందంగా సాగే ఐదు రోజుల గాస్పెల్ క్యాంప్‌కు యువతీ యువకులకు మా ఆహ్వానం.

**లొకేషన్ :**

గ్రేస్ సిటీ, దవురోళ్ళపల్లి గ్రామం, ఒ.డి.సి. మండలం, కదిరి తాలూకా, అనంతపురం జిల్లా.
(ఒ.డి.సి. సెంటర్ దగ్గరగల కొండకమర్ల వెళ్ళే దారిలో గ్రేస్ సిటి కలదు.)

**క్యాంప్ సెటప్ :**

రిజిస్ట్రేషన్ ఫీజు లేదు.
ఉచిత భోజన వసతి కలదు.

**మీరు చేయవలసినది :**

క్యాంప్‌కు బైబిలు, పెన్ను, నోట్స్, మీ వ్యక్తిగత వస్తువులు తెచ్చుకోవలెను.

ఇట్లు: **నతనయేల్ ఆర్. కొడవటికంటి,** యు.సి.యల్.ఐ. చర్చి, ప్రేయర్ హిల్ కాలనీ,
ఒంగోలు - 523 001 ఫోన్ : 9908822365

## స్మృత్యంజలి

మన ప్రియులు హన్నాకృప కుటుంబసభ్యులైన శ్రీ (సి.ఎ.హెచ్. బెన్నిసన్) చేగుడి ఆల్బర్ట్ హెరాల్డ్ బెన్నిసన్- షారోన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కదిరి. వారు ప్రభువు పిలుపునందుకొని ఏప్రిల్ 18వ తేది, సోమవారం రాత్రి 10:20 నిమిషాలకు ప్రభువునందు నిద్రించినారు. వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు - మా ఓదార్పు, సానుభూతిని ప్రకటిస్తున్నాము. జ్ఞాపకార్థ కూటము మే 3 , 2011 ఉదయం 11 గం॥ లకు కదిరిలో జరుపబడును.

## కర్ణాటకలో వికలాంగుడైన పాస్టరుపై దాడి:-

బాగల్‌కోట్:- వికలాంగ పాస్టరైన గురప్ప పోవార్ మరియు అశోక్ మోతిలాల్ పోవార్‌లు గుడ్ ఫ్రైడే ప్రార్థనలు జరుపుచుండగా చంద్ర అనే వ్యక్తి నాయకత్వంలో 50 మంది వరకూ మతతీవ్రవాదులు ఒక గుంపుగా చర్చిలో ప్రవేశించి అక్కడున్న వారినందరినీ హిందూ మతంలోకి మారమని ఆదేశించారు. అంతేగాక పాస్టర్ల నుదుటిపై కుంకుమను రుద్ది హిందూ మతంలోకి మారమని బలవంతం చేసిరి. కానీ యేసుక్రీస్తును మాత్రమే నమ్ముతామని చెప్పినందుకు వారిని చావగొట్టారు.

ఈ విషయంలో గ్లోబల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ క్రిస్టియన్స్ వారు వారి కుటుంబాలకు మాత్రమే గాక కర్ణాటకలో బాధింపబడుతున్న ఈవిధంగా బాధింపబడుతున్న పాస్టర్లకు, వారి ఆరాధనలకు భద్రత కల్పించవలసిందిగా పోలీసులను కోరారు.